ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

TUESDAY 21ST JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 125 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 21 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :125 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అస్సాంలో భారీ వర్షాలు, వరదలు.. 10 మంది మృతి..

గౌహతి: అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వర్షాలకు అస్సాం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 794 గ్రామాలు ప్రభావితమయ్యాయి. శివసాగర్, చరైడియో, జోర్హాట్, దిబ్రూఘర్, సోనిత్‌పూర్, బిస్వనాథ్, గోలాఘాట్, ధేమాజీ, తిన్‌సుకియా, నాగావ్, కర్బీ అంగ్లాంగ్, కాచర్, ఉదల్‌గురి, చిరాంగ్, కమ్‌రూప్, కమ్‌రూప్ (మెట్రో) జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆయా జిల్లాల్లో మొత్తం 3.62 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

హైదరాబాద్,జూలై20 క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్దిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు,

➤ మిగతా 2వ పేజిలో..

## ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు



- సిజెపి కార్యకర్తల రాకతో పార్లమెంట్ వద్ద ఉద్రిక్త
- పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలదిమంది
- ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం

న్యూఢిల్లీ,జూలై20 దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి

➤ మిగతా 2వ పేజిలో..



## మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం...

- చివరి దశకు చేరుకున్న పరీక్షలు
- నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ పనులు
- భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ
- శాస్త్రీయ విధానంతో కాళేశ్వరం బ్యారేజీల పునరుజ్జీవనం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూలై 20 కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల

➤ మిగతా 2వ పేజిలో..

## పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ధోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోద్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- మంత్రి తుమ్మలతో కలసి ప్రారంభించిన భట్టి



ఖమ్మం,జులై 20 పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్

➤ మిగతా 2వ పేజిలో..

## కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

- డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి రూ. 90.85 లక్షల ఆర్థిక సాయం
- ఉద్యోగులంతా కలసి సమీకరించిన ధనం చెక్కు రూపంలో అప్పగింత
- కార్మికుల కృషిని అభినందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూలై 20 టీజీఎస్ ఆర్టీసీ కేవలం ఒక రవాణా సంస్థ మాత్రమే కాదని... వేలది మంది ఉద్యోగుల ఉమ్మడి కుటుంబమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులు 'చేయూత'

➤ మిగతా 2వ పేజిలో..




## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం..యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూలై20 పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్



దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ

## ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

- ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు



- బాన్సువాడ ఘటనపై స్పందించన ప్రభుత్వం
- నిమ్స్‌లో బాలింతను పరామర్శించిన హరీష్ రావు

హైదరాబాద్,జూలై20 ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

➤ మిగతా 2వ పేజిలో..

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు. ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు. అజఖీఇ పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ప్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని అన్నారు. ఈ పథకం ఫెయిల్ అయితే విమర్శించాలని కొందరు సంతోషపడ్డారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు ఇంటి కల నెరవేర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలా ఇళ్లు కట్టించి ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రం తమ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఆ లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం ఒఎఉ ఇళ్లను నిర్మించిందని తెలిపారు. నగరంలో చాలాచోట్ల హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయని ప్రస్తావించారు. ఎంత విలువైన భూమి అయినా పేదలకు ఇవ్వాలని తాము నిర్ణయించామని చెప్పుకొచ్చారు. పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతోందని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. మొదటి విడతలో 16నియోజకవర్గాల్లో 7680 ఎ÷-లాట్లను నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్యూర్ పరిధిలోని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో స్థలం లేని పేదలు కిరాయి ఇళ్లలో ఉంటున్నారని తెలిపారు. అజఖీఇలో పేదలకు తమ ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే పథకాన్ని ప్రారంభించామని వెల్లడించారు. గత ప్రభుత్వం హౌసింగ్ విభాగాన్నే రద్దు చేసిందని చెప్పుకొచ్చారు. తాము దాన్ని పునరుద్ధరించామని అన్నారు. బల్కంపేట ఎల్లమ్మ బోనాల ముందు అజఖీఇలో ఈ పథకం ప్రారంభించామని వెల్లడించారు. మళ్లీ వచ్చే బోనాల నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు ప్రకృతి విపత్తులను

కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నార హరీశ్‌రావు తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్లరక్తకణాలు తగ్గాయి.. కిడ్నీ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి పసిగుడ్డులకు ఇన్‌ఫెక్షన్ సోకిందని తెలిపారు. బాలింతల నుంచి పాలు తాగడం వల్ల నీలోఫర్‌లో పసిగుడ్డులు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలింతలు పూర్తిగా కోలుకోకుండా పసిగుడ్డులను ఎవరు చూసుకుంటారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరుగురికి 10వ తేదీన ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11వ తేదీన సిజేరియన్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. థియేటర్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు అంటున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కూడా కారణమని అంటున్నారని అన్నారు. కాలం చెల్లిన మందులు వాడినందుకే ఈ పరిస్థితి వచ్చింటున్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. వైద్యారోగ్య అధికారులు కనీసం పరామర్శించిన పాపాన పోలేదని విమర్శించారు. ఘటన నుంచి గురించి పూర్తిస్థాయి విచారణకు ఆదేశించలేదని అన్నారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక పేషెంట్ నగలు అమ్మి, అప్పు తెచ్చి వైద్య చికిత్సలు చేయించామని కుటుంబీకులు చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కేసీఆర్ హయాంలో గర్భిణులకు న్యూట్రీషన్ కిట్, బాలింతలకు కేసీఆర్ కిట్‌లు ఇచ్చామని తెలిపారు. మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. అమ్మ ఒడి వాహనాల్లో బాలింతలను సురక్షితంగా ఇళ్లకు చేర్చామని చెప్పారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు గణనీయంగా తగ్గాయని అన్నారు.

# ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు

ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

## ఎస్‌బిఐ పర్యవేక్షణలో విరాళాల లెక్కింపు

### ఆయోధ్య విరాళాల లెక్కింపుపై కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,జులై 20 అయోధ్య రామమందిరానికి భక్తుల నుంచి అందుతున్న విరాళాల లెక్కింపు పక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆలయ విరాళాల లెక్కింపు బాధ్యతలను దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షించనుంది. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడం, అందుకు అనుగుణంగా కానుకల రూపంలో వస్తున్న నగదు, బంగారు, వెండి కానుకలను ఎప్పటికప్పుడు లెక్కించడం ట్రస్ట్ సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ కీలక మార్పులు చేపట్టారు.విరాళాల లెక్కింపు మొత్తం నిపుణులైన ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది సమక్షంలో, పూర్తి భద్రత నడుమ జరుగుతుంది. పెరిగిపోతున్న కానుకల నిల్వలను దృష్టిలో ఉంచుకుని, రోజుకు 12 గంటల పాటు లెక్కింపు పక్రియను కొనసాగించనున్నారు. ఈ 12 గంటల లెక్కింపు నిరంతరాయంగా సాగేందుకు వీలుగా సిబ్బందిని రెండు షిఫ్టులుగా విభజించారు. బాలరాముడి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు. హుండీలు అతి తక్కువ సమయంలోనే నిండిపోతుండ టంతో, సాంప్రదాయ పద్ధతిలో లెక్కింపు ఆలస్యమవుతోంది.

# మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం...

రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ , నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలు నేల స్వభావం, పునాదులు, కాంక్రీట్ నిర్మాణం, ఇతర నిర్మాణ భాగాలపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆ పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని, వాటి ఫలితాలను ఐఐటీ బొంబాయికి పంపించగా, అక్కడ నిపుణులు సమగ్ర పునరుద్ధరణ డిజైన్లను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం డయాఫ్రం వాల్ నిర్మాణం పునరుద్ధరణలో భాగం కావచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని సాంకేతిక నివేదికలను పరిశీలించిన అనంతరమే తుది మరమ్మతుల విధానాన్ని నిర్ణయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ, జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ , కేంద్ర జల సంఘం సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పునరుద్ధరణ పక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞులైన ఇంజినీర్ల సేవలను ప్రభుత్వం వినియోగిస్తోందని, కల్నల్ పరిక్షిత్ మెహ్రా నేతృత్వంలోని సమన్వయ కమిటీ పరీక్షలు, సాంకేతిక ప్రణాళికలను పర్యవేక్షిస్తూ పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. ÷-రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పునరుద్ఘాటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాస్త్రీయ పరీక్షలు, నిపుణుల రూపకల్పన, చట్టబద్ధ భద్రతా అనుమతులు పూర్తయిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ కీలక ప్రాజెక్టును శాశ్వత భద్రతతో పునరుద్ధరించి రాష్ట్ర అవసరాలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా సేకరించిన రూ. 90,85,500 తొంభై లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల రూపాయల భారీ ఆర్థిక సహాయ చెక్కును సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ వై.నాగిరెడ్డి ల చేతుల మీదుగా దివంగత డ్రైవర్ సతీమణి హేమలత, కుమారుడు హేమంత్, కుమార్తె షాలినిలకు ఈ చెక్కును అందజేసి సంస్థ తరపున పూర్తి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికుల కోసం ప్రాణత్యాగం చేసిన దివంగత కోల శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులందరూ అండగా నిలవడం వారి మానవత్వానికి నిదర్శనమన్నారు. శంకర్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో అర్ధరాత్రి వేళ స్వయంగా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అందులో భాగంగానే దివంగత శంకర్ కుమారుడు హేమంత్‌కు ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తున్నామని, అలాగే ఆ కుటుంబానికి ఇల్లు కూడా మంజూరు చేశామని ప్రకటించారు. గత ప్రభుత్వాల కాలంలో ఆర్టీసీ కార్మిక సంఘాలను ఎత్తివేసి, నిరంకుశంగా వ్యవహరించారని మంత్రి విమర్శించారు. అయితే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీలోని ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి ప్రభుత్వం నెలకు రూ. 300 కోట్లు ఆర్టీసీకి విడుదల చేస్తోందని, ఈ పథకం వల్ల పనిభారం పెరిగినప్పటికీ సిబ్బంది ఎంతో కష్టపడి విజయవంతం చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా రాఖీ పౌర్ణమి వంటి పండుగ రోజుల్లోనూ మహిళా ప్రయాణికుల కోసం కార్మికులు తమ సోదరులకు రాఖీ కట్టి మరీ విధులు నిర్వహించడం వారి నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు. కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ. 6 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ఆర్టీసీ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సహా ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని మంత్రి స్పష్టం చేశారు. రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల సౌలభ్యం, కార్మికుల సంక్షేమం అనే మూడు ప్రధాన అంశాల ఆధారంగా సంస్థను ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్మిక సంఘాల ఎన్నికల అనంతరం నలుగురు మంత్రులు, అధికారుల కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ఆర్టీసీ విలీన పక్రియను కూడా ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే క్యూర్ ఏరియా పరిధిలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మిస్తామని, గ్రామాల నుండి రాజధాని వరకు కొత్త రూట్లలో బస్సులు నడుపుతూ, మెట్రో మరియు ఎంఎంటిసి సర్వీసులతో ఆర్టీసీని అనుసంధానం చేసి రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ఆర్టీసీ పేదవాడి గుండె చప్పుడు అని, కాబట్టి యాజమాన్యం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి చర్యల్లో ఉద్యోగులంతా మరింత బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ తోటి ఉద్యోగి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు సంస్థలోని సిబ్బంది అంతా ఏకతాటిపైకి వచ్చి రూ. 90.85 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని అందించడం ఆర్టీసీ ఉద్యోగులలో ఉన్న అంతర్గత బంధానికి, పరస్పర సహకారానికి ఒక గొప్ప నిదర్శనమన్నారు. సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క ఉద్యోగికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఒక ఉద్యోగి కష్టంలో ఉంటే మొత్తం సంస్థ అండగా నిలవాలనే గొప్ప సంస్కృతి టీజీఎస్ ఆర్టీసీ సొంతమని, ఈ కార్యక్రమం ఆ విలువలను మరోసారి చాటిచెప్పిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కట్టుబడి ఉందని, సిబ్బందికి అవసరమైన భద్రత, శిక్షణ, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతర చర్యలు తీసుకుంటున్నామని ఎండీ స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని, ప్రతి డ్రైవర్, కండక్టర్ అత్యంత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సంస్థ ఆర్థిక బలోపేతంతో పాటు ఉద్యోగుల సంక్షేమం కూడా సమానంగా ముఖ్యమని యాజమాన్యం విశ్వసిస్తోందని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తాము అందుబాటులో ఉంటామన్నారు. ప్రయాణికులకు నాణ్యమైన, సురక్షితమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ టికెటింగ్, బస్సుల ఆధునీకరణ వంటి ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## కుక్కను తప్పించబోయి అదుపు తప్పిన ఎలక్ట్రికల్ స్కూటీ ..

- మహిళ కు తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతు మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -20(అక్షరం న్యూస్ )

అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి ద్విచక్రవాహనం కిందపడడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రి లో చికిత్స పొందుతు మృతి చెందిన విషాద సంఘటన ముస్తాబాద్ మండలం లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.ముస్తాబాద్ మండలం బంధన్ కల్ గ్రామానికి చెందిన గుడ్లు సత్తవ్వ (70)ఈ నెల 7వ తేది న సాయంత్రం తన మనుమరాలు అయినా నవ్య తో బంధన్ కల్ నుండి ముస్తాబాద్ కు ఎలక్ట్రికల్ స్కూటీ పైన బయలు దేరారు. ముస్తాబాద్ శివారులో ని యూ టర్న్ వద్ద కు రాగానే అకస్మాత్తుగా కుక్కలు వారి ఎలక్ట్రికల్ స్కూటీకి అడ్డుగా రావడంతో. స్కూటీ అదుపు తప్పి పడిపోయారు స్కూటీ నుండి పడిన మనుమరాలు నవ్యకు, గాయాలయ్యాయి,సత్తవ్వ తలకు తీవ్ర గాయాలు కావడం తో హుటాహుటిన 108లో ముస్తాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రి కి తరలించారు. వైద్యుల సలహాల మేరకు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి కి తరలించగా సోమవారం ఉదయం చికిత్స పొందుతు మృతి చెందింది అని ఎస్ ఐ జ్యోతి ఒక ప్రకటన లో తెలిపారు మృతు రాలి బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

## పడమటిగూడెంలో మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరణ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 20: ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డులో నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుస ను గుర్తు తెలియని వ్యక్తి బలవంతంగా లాక్కొని అపహరించిన సంఘటన మండలంలోని పడమటీగూడెంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సమాచారం తెలిసిన వెంటనే సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ సోమవారం పడమటిగూడెం చేరుకొని బంగారు గొలుసు అపహరణకు సంబంధించిన వివరాలను బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం చక్కెర నాగమణి ప్రతి రోజు మాదిరిగానే ఆదివారం రాత్రి ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డులో మంచం వేసుకొని పడుకొని నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి బలవంతంగా లాక్కొని ఇంటి ముందున్న గేటుపై నుంచి దూకి పారిపోయాడు. గమనించిన నాగమణి గట్టిగా అరవడంతో చుట్టుపక్కల ఉన్న వారు అక్కడికి చేరుకొని గుర్తు తెలియని వ్యక్తి కోసం వెతికిన ఎలాంటి ప్రయోజనం లేకుండపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు

## తోటి హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహించిన హోంగార్డు బుట్టి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు.తోటి ఉద్యోగి అకాల మరణంతో ఒంటరైన ఆయన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో గోదావరిఖని, రామగుండం సబ్‌యూనిట్లలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ.49,000లను సోమవారం అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్ సమక్షంలో శ్రీనివాస్ తల్లికి అందజేశారు.ఈ సందర్భంగా తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన హోంగార్డులను అడిషనల్ డీసీపీ అభినందించి,వారి సేవాభావాన్ని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీలు ప్రతాప్,రమేష్,ఆర్ఐ (హోంగార్డ్స్) పెద్దన్న, హోంగార్డులు నాథరి శ్రీనివాస్,ఇటిక్యాల సారయ్య, వేముల మహేందర్, ఎం.డి. ఆరిఫ్, సుద్దమల్ల మల్లేష్, మీస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డులో రామగుండం కరాటే విద్యార్థుల ప్రతిభ






- రికార్డు విజేతలను సత్కరించిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏప్రిల్ 26న నిర్వహించిన లార్జెస్ట్ కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2,900 మంది విద్యార్థులు, సీనియర్ కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. వీరిలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన 1,212 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు.ఈ అరుదైన ఘనతలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగుండానికి చెందిన జపాన్ షిటో ర్యూ కరాటే స్కూల్‌కు చెందిన 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు.గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రత్యేకంగా అభినందించి, సర్టిఫికెట్లు,మెడల్స్ అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,కరాటే అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని, జీవితంలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే గొప్ప మార్షల్ ఆర్ట్ అని అన్నారు.ముఖ్యంగా బాలికలు స్వీయరక్షణ కోసం కరాటేను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు.క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తూ దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరెన్నో గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జపాన్ షిటో ర్యూ కరాటే స్కూల్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ అండ్ బెల్ట్ ఎగ్జామినర్ కరాటే శ్రీనివాస్ పాల్గొనడం సంస్థకు గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు.ఆయన ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం పట్ల జపాన్ షిటో ర్యూ కరాటే స్కూల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రమేష్,సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లు ఎస్. శ్రీనివాస్,శ్రావణ్ పటేల్,సంజన, అభిజ్ఞ,ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీరామ్, స్పందన క్లబ్ కార్యదర్శి డాక్టర్ కె. నరేంద్ర సోనీ, చిరంజీవి ఆదిత్య, స్వామి,గణేష్ రాజ్‌తో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## “మాట నిలబెట్టుకోండి కేటీఆర్... రాజకీయ సన్యాసమా? ప్రజలకు క్షమాపణా?”

- 70,664 ఉద్యోగాలు ఇచ్చాం... రాజకీయ సన్యాసం తీసుకుంటారా? -- కేటీఆర్‌కు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సవాల్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యాస

, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 70,664 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని కేటీఆర్ రాజకీయ సన్యాసం చేస్తారా అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ సవాల్ చేశారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో చేరిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. “70 వేల ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు అయితే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు అధికారిక లెక్కలు మీ ముందున్నాయి. మీ మాటకు కట్టుబడి రాజకీయ సన్యాసం తీసుకుంటారా? లేక తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగ యువతకు బహిరంగ క్షమాపణ చెబుతారా?” అని సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పార్టీ బీజేపీతో కుమ్మక్కై కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ అంగీకరించరని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా త్వరలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి మరిన్ని ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, బొంతల రాజేష్ కార్పొరేటర్లు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

## మండల అధ్యక్షులు బానోత్ రూఫ్ సింగ్ ను సన్మానించిన ఎదుల్లపల్లి గ్రామ కమిటీ



మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ జులై 20(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బానోత్ రూప్సింగ్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎదుల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కడుదూరి కుమార్ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దనసరి ముత్తయ్య ఉప సర్పంచ్ కంచర్ల జలంధర్ కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి మాజీ జడ్పిటిసి కారోజు రమేష్ మాజీ వైస్ ఎంపీపీ కొత్తగూడ కాడబోయిన జంపయ్య గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్‌లో రెండో నెంబర్ ప్లాట్‌ఫారంపై మరుగుదొడ్లు ఏర్పాటు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ప్లాట్‌ఫారంపై మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన రైల్వే అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మరుగుదొడ్లను పూర్తిగా శుభ్రపరచించి ప్రయాణికుల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ప్రయాణికులు ఊరట వ్యక్తం చేస్తున్నారు.సమస్య పరిష్కారానికి సహకరించిన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈఎన్), ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ (ఐఓడబ్ల్యూ), హెల్త్ ఇన్‌స్పెక్టర్ (హెచ్ఐ), ఎలక్ట్రికల్ ఫోర్‌మన్ (ఈఎల్)తో పాటు రామగుండం రైల్వే అధికారులకు అనుమాస శ్రీనివాస్ ప్రయాణికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం... గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన రామగుండం సీపీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను ఓర్పుతో విని,ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి,చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా ఫిర్యాదుదారులకు పోలీస్ శాఖపై మరింత భరోసా, విశ్వాసం పెరుగుతుందన్నారు.ప్రజలు, బాధితులు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా చట్టపరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన)కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి ఒక పూట భోజనం పెట్టండి

• తుమ్మ రాజ్ కుమార్.



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / జూలై 20, /అక్షరం న్యూస్ .

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కామ స్రవంతి- కుమారస్వామి ల చిన్న కుమారుడు సాయి దత్త పుట్టినరోజు సందర్భంగా సోమవారం రోజు పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో యువ సంకల్ప ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం ఇన్చార్జి దేశెట్టి రమేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజు అంటే హంగులు ఆడంబరాలు చేయకుండా ఆకలితో ఉన్నవారికి ఒక పూట కడుపునిండా భోజనం పెడితే వేయి జన్మల పుణ్యం వస్తుందని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో 20 మంది దివ్యాంగులు ఉంటారని,ఇంట్లో ఎలాంటి కార్యక్రమమైనా వీరికి ఒక పూట భోజనం పెట్టి ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ సూచించారు. పుట్టినరోజు వేడుకలంటే హంగులు ఆడంబరాలు చేయకుండా ఆకలితో ఉన్నవారికి ఒక పూట భోజనం పెట్టడం ఉత్తమమని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్విష్ సెంట్రల్ ఇంచార్జ్ శ్రీనివాస్, సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -20(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం, చిప్పల పల్లి గ్రామం లో ప్రస్తుత గ్రామ సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమంలోముస్తాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, చీకోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, పార్టీ నాయకులు తాడేపు ఎల్లం,పడిగే ఆంజనేయులు, దోనుకుల కర్ణకర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు, వివిధ గ్రామ సర్పంచ్ లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/జులై -20(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో మాజీ బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గున్నాల గణేష్ మాతృమూర్తి శనివారం మృతి చెందడం తో సోమవారం వారి కుటుంబాన్ని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ పడిగే సబితా ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ కొప్పు లక్ష్మణ్ లు పరామర్శించి ఓదార్చారు. వారి మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం చరవాణి లో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య లు గున్నాల గణేష్ గౌడ్ ను ఓదార్చారు

## గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్
# పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం





జ్యోతి నగర్ ఎన్టిపిసి జిల్లా 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిక్‌వాడా ప్రాంతంలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రాంతంలో పాత భవనాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాలు ఎక్కువగా ఉండటంతో కొందరు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన సమాచారం మేరకు నార్కోటిక్ డాగ్ సహాయంతో ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 32 మోటార్‌సైకిళు ,,ఒక టాటా ఏస్ ట్రాలీని స్వాధీనం చేసుకోగా, నంబర్ ప్లేట్లు లేని 12 ద్విచక్ర వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ వ ా ట్ల ా డ ు త ూ . . . గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం,నిల్వ, సరఫరా,అక్రమ రవాణా,విక్రయం, సేవించడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. గంజాయి,ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉన్న వారందరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్క్రాప్ దొంగతనాలు, పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ,ప్రైవేటు ఆస్తుల చోరీలు, దొంగిలించిన స్క్రాప్ కొనుగోలు,నిల్వ, రవాణా,విక్రయం వంటి నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. అలాంటి నేరాల్లో పాల్గొనే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రజలను భయాందోళనలకు గురిచేసే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మహిళల భద్రత,సైబర్ మోసాలు,సామాజిక మాధ్యమాల వినియోగంలో భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డయల్-100 సేవలు, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపులో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి ప్రతి కాలనీ, వ్యాపార సంస్థ, నివాస ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతలను పరిరక్షించడం, పోలీసులకు--ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎం.రమేష్,ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జాలోద్దీన్,ఎస్సైలు ప్రసాద్,మనోహర్, అనూష,లక్ష్మణ్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాన దేవుడా కరుణించు...





• **ముస్తాబాద్ లో" కప్ప తల్లి "పూజలు**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై- 20(అక్షరం న్యూస్ )

వర్షాకాలం సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఆశించిన స్థాయిలో వర్షాలు కురువకపోవడం తో రైతాంగం తో పాటు సాధారణ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కరువు కోరల్లో చిక్కుకున్న తమ ప్రాంతాన్ని సుభిక్షం చేయాలని సమృద్ధిగా వర్షాలు కురిపించాలని కోరుతూ ముస్తాబాద్ మండల కేంద్రం లో గ్రామస్తులు సాంప్రదా య బద్ధంగా కప్ప తల్లి ఆటలు ఆడి వాన దేవునికి వినూత్న0గా ఆహ్వానం పలికారు. ముందుగా స్థానిక పెద్ద చెరువు నుండి నీరు తీసుకోని వచ్చి స్థానిక శివ కేశవ ఆలయం లో ని శివునికి ఆలయ కమిటీ చేర్మెన్ శరయ్య ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, రైతులు, జలాభిషేకం నిర్వహించారు. అనంతరం రోకలి బండకు కప్పలను వస్త్రం తో (గుడ్డ లో )కట్టి శివాలయం నుండి ప్రారంభమై గ్రామ వీధులగుండా ఊరేగించారు." కప్ప తల్లి కప్ప తల్లి కడుపు నిండా నీళ్లు పోయి "…. అంటూ వర్షాగమనాన్ని ఆకాంక్షిస్తూ. గ్రామ వీధుల్లో పాడిన పాటలు, కేరింతలు మారుమోగాయి. ఊరేగింపు ప్రతి ఇంటి ముందుకు వెళ్ళినప్పుడు. స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో కప్పలపై రోకలి పట్టుకున్న వారిపై గింజలతో బిందెలతో నీళ్లు పోసి వాన దేవుడిని ప్రార్థించారు. ఈ వినూత్న సాంప్రదాయ ఉత్సవంలో ఏద్దండి నరసింహ రెడ్డి

, ఎల్సని దేవయ్య,కనమెని శ్రీనివాస్ రెడ్డి తాళ్ల రాజు, ప్రతాప్ రెడ్డి,,దేవేందర్, యాగండ్ల మల్లేశం,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## గ్రీన్ డే సందర్భంగా దీప్తి కిడ్స్ కార్నర్‌లో మొక్కలు నాటిన చిన్నారులు







జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఎన్టీపీసీ రామగుండం--తెలంగాణ ఆధ్వర్యంలో గ్రీన్ డే సందర్భంగా సోమవారం దీప్తి కిడ్స్ కార్నర్‌లో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దీప్తి కిడ్స్ కార్నర్‌కు చెందిన చిన్నారులు ఉత్సాహంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై తమ బాధ్యతను చాటుకున్నారు. చిన్నప్పటి నుంచే ప్రకృతిని సంరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలనే సందేశాన్ని వారికి అందించారు.

పిల్లల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు వారిని భావితరాల హరిత దూతలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంలో పర్యావరణ బాధ్యతను పెంపొందించే దిశగా ఎన్టీపీసీ రామగుండం--తెలంగాణ ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం చేపడుతోందని పేర్కొన్నారు.

## జీ ఓ 25సవరించాలని ఉపాధ్యాయుల నిరసన




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -20(అక్షరం న్యూస్ )

ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల నిష్పత్తి ప్రమాణాలను నిర్దేశిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం. 25 ను సవరించాలని ముస్తాబాద్ మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు . ఇన్ సర్వీస్ టీచర్ ట్రేనింగ్ లో మధ్యాహ్నం భోజన సమయం లో నిరసన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తిని 1:30 నుంచి 1:20కి తగ్గించాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోకుండా శాస్త్రీయత లేకుండా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడంపై ఉపాధ్యాయలు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి ఈ జీఓలోని విధానాలు ఆటంకంగా మారుతున్నాయని, దీనివల్ల గ్రామీణ విద్యకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు ఈ నిరసనలో వివిధ సంఘాల ప్రధాన బాధ్యులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, గుమ్మడి బాలకిషన్ , శివ శంకర్, శర్మగారు, స్వామి గౌడ్ , పోరండ్ల శ్రీనివాస్ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ యూపీఐ ట్రాన్సక్షన్ తో 7 గ్రాముల బంగారంతో పరార్

- సిసి టీవీ లో నిందితుడు ఫోటో.



భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు మండలం /జూలై 20/ అక్షరం న్యూస్ : మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఫేక్ యూపీఐ ( ఫోన్ పే ) లావాదేవీతో ఓ బంగారు నగల దుకాణంలో చోరీ జరిగింది.మండల కేంద్రంలోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చేతన్ జువెలరీ షాపులో సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన రవి బంగారం దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు.యజమాని తెలిపిన వివరాల ప్రకారం, ఓ గుర్తు తెలియని వ్యక్తి దుకాణానికి వచ్చి బంగారు నగలు కొనుగోలు చేసినట్లు నటించి, ఫోన్ పే ద్వారా నగదు చెల్లించినట్లు నకిలీ (ఫేక్) లావాదేవీ చూపించాడు. అనంతరం బంగారం తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.కొద్దిసేపటి తర్వాత ఖాతాను పరిశీలించిన దుకాణ యజమానికి డబ్బులు జమ కాలేదని తెలిసింది. వెంటనే ఆ వ్యక్తిని పిలిచినా స్పందించకుండా పరారయ్యాడు.ఈ ఘటనలో సుమారు 7 గ్రాముల బంగారం, దాదాపు రూ.1.05 లక్షల విలువైన నగలు చోరీకి గురైనట్లు యజమాని తెలిపారు.ఘటన అనంతరం దుకాణంలోని సీసీటీవీ దృశ్యాలను సోషల్ మీడియాలో విడుదల చేసిన యజమాని, నిందితుడిని గుర్తించి పట్టుకునేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

## పబ్లిక్ టాయిలెట్స్ కు శంకుస్థాపన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 20 :

మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం ఎదురుగా( బంజరు దొడ్డి) స్థలంలో మూడు లక్షల వ్యయంతో చేపట్టే సానిటరీ హౌస్ కి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, గ్రామ సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ లు సోమవారం శంకుస్థాపన చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద చేపట్టే ఈ పనుల్లో స్త్రీ, పురుషుల కోసం వేరువేరుగా రెండు పబ్లిక్ టాయిలెట్స్ ని నిర్మించనున్నారు. దేవాలయానికి వచ్చే వారికోసం,అలాగే స్థానిక ప్రజల కోసం ఇవి ఎంతో ఉపయోగపడతాయని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,జడ్పీ ఇన్చార్జి సీఈవో సూరి,ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ దావరి యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, మహాదేవ స్వామి దేవాలయ చైర్మన్ కూరెల్లి పెద్ద ఉపేందర్, మార్కెట్ డైరెక్టర్ ఎండీ. బాషు మియా, నామల బుచ్చయ్య, స్థానికులు బొట్ల రాజు,మహేందర్,మహిళా సంఘము ప్రతినిధి ఇమ్మడిశెట్టి అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అంతర్గాం

## మండలంలోని ఆకెనపల్లి సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా..!






జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అన్నదాతలపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం భారతీయ జనతా పార్టీ అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్ నాయకత్వంలో ఆకనపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, వ్యవసాయ రంగమే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, అలాంటి రైతులకు అవసరమైన సమయంలో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తరచూ జరుగుతున్న విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పంటలను కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు పొలాల వద్దే గడపాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే ఈ నిర్లక్ష్య వైఖరిని ప్రభుత్వం వెంటనే మార్చుకొని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్ మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని అన్నారు. సాగునీటి కోసం విద్యుత్‌పై ఆధారపడిన రైతులకు సమయానికి విద్యుత్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు భారతీయ జనతా పార్టీ వారి తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

అనంతరం ఆకనపల్లి విద్యుత్ శాఖ ఏఈ శంకరయ్య మరియు అంతర్గాం ఎమ్మార్వో పడాల ప్రసాద్ కు వినతిపత్రం అందజేసి, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్ లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ మరియు అంతర్గాం మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్, జక్కన బాలు, గోల్లూరి పురుషోత్తం,ధర్మాజీ శ్రీనివాస్,మీడివెల్లి అంజి, గుర్రాల మహేష్, తీగుట్ల నవీన్, దుంపేటి రాజు, శ్రీకాంత్, గద్దల మహేష్, కారుకూరి భరత్, తోటపల్లి శ్రీకాంత్, పైడిపల్లి విజయ్ గౌడ్,మాద ప్రభాకర్, , పరకాల మురళి, కొట్టే ప్రవీణ్ ,సంతోష్, జక్కుల పద్మ - ప్రవీణ్, అందె రాజ్ కుమార్ చారి, బుంగ మహేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వారాహి మాత స్వాములకు అన్నప్రసాద వితరణ







అక్షరం న్యూస్ । నేరేడుచర్ల, జూలై 20:

ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విజయదుర్గ ఆలయంలో కొలువై ఉన్న శ్రీ వారాహి అమ్మవారి ఆలయంలో వారాహి మాత మాలధారణ స్వాములకు హుజూర్‌నగర్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వరరావు, 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి స్వయంగా స్వాములకు అన్నప్రసాదం వడ్డించి ఆశీస్సులు పొందారు. వారాహి అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు సేవ చేయడం పుణ్యకార్యమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వారాహి మాత మాలధారణ స్వాములు, భక్తులు, కొమ్మరాజు శ్రీను, అంజి, మహేష్, భాస్కర్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ : ఒకరి మృతి..



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -20(అక్షరం న్యూస్ )

సిద్దిపేట జిల్లా నారాయణ రావు పేట్ మండలం బచ్చుయిపల్లి సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ముస్తాబాద్ మండలం కు చెందిన ఒకరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.స్థానికుల కథనం మేరకు.. ముస్తాబాద్ మండల పరిధిలోని బంధన్ కల్ గ్రామానికి చెందిన తుపాకుల సాయి,(26) మద్దికుంట గ్రామానికి చెందిన ఇల్లేందుల మల్లేశం తమ తమ పనుల నిమిత్తం ఒకరు సిద్దిపేట కు, మరొకరు సిద్దిపేట నుండి ఇంటికి వెళుతున్న క్రమంలో సిద్దిపేట జిల్లా బచ్చుయిపల్లి పెద్దమ్మ ఆలయం వద్ద ఎదురెదురుగా ఢీకోనడం తో తుపాకుల సాయి అక్కడికక్కడే మృతి చెందాడు.మరో బైక్ పైన ఉన్న మల్లేష్ కు తీవ్ర గాయాలు కావడం తో సిద్దిపేట లోని ఆసుపత్రి కి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.



యువకుడు



మృతి చెందడం తో బంధన్ కల్ గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- సర్పంచ్ వల్లాల అశోక్




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 20: మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సర్పంచ్ వల్లాల అశోక్ అన్నారు. మండలంలోని కోమల్లలో వెన్నెల గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి రైతు సేవా కేంద్రంను ఆయన సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ర అశోక్, వార్డు మెంబర్లు సంతోష్, లావణ్య, కల్పన, వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంద కుమారస్వామి, బొల్లపల్లి కుమార స్వామి, మేకల మురళి, అన్నపు రెడ్డి, ఎఈవో కీర్తి స్నేహ, వసంత, సరిత, స్వప్న, రజిత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రజావాణి..

- సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్



సూర్యాపేట టౌన్ జులై 20అక్షరం న్యూస్

సోమవారం సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే బస్తీ దవాఖానాలు

- మహిళా భవనాలకు నిధులు అందిస్తా
- యూరియా కొరత కేంద్ర ప్రభుత్వానిదే.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / జూలై 20, /అక్షరం న్యూస్ .

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో సోమవారం రోజున నూతన బస్తీ దవాఖాన నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పల్లె దవఖానలు, బస్తీ దవాఖానలకు ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన చికిత్సలు అందిస్తూ పాలన సాగిస్తున్నారని, అందులో భాగంగానే ఏడవ వార్డులో 20 లక్షల రూపాయలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. దవాఖాన కు కావలసిన బోర్వెల్, ప్రహరీ నిర్మాణం తోపాటు ఇతర సౌకర్యాలను కల్పించేందుకు మరో ఐదు లక్షల రూపాయలు మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు.దీంతో పాటు మున్సిపల్ పరిధిలో సుగ్లంపల్లి, పూసాల, సుల్తానాబాద్ లలో మహిళా భవనాలకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని మహిళలందరికీ 10 గుంటల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు అందిస్తానని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం యూరియా కొరతను సృష్టిస్తుందని గతంలో ప్రధానిగా ఉన్న నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ఎలాంటి కొరత లేకుండా యూరియాను అందించారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎల్ - నోవా ప్రభావం ఉందని రైతులందరూ వరికి బదులుగా ఆరుతరి పంటలు వేసుకోవాలని ప్రస్తుతం నీటిమట్టం ఉన్న మరో రెండు నెలల్లో భూగర్భ జలాలు అడుగంటుతాయని రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. యూరియాకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడి దిగుబడులను పెంచుకునే విధంగా రైతులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ మున్సిపల్ కౌన్సిలర్లు వైద్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు,పాల్గొన్నారు.

# వెల్లువిరిసిన వాణి సెకండరీ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆప్యాయత

- ఇరవై ఏళ్ల తర్వాత ఒకేచోట కలిసిన గురువులు--శిష్యులు

రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) జూలై 20 అక్షరం న్యూస్

కాలం ఎంత గడిచినా గురు- శిష్యుల అనుబంధం చిరస్థాయిగా నిలుస్తుందనే విషయాన్ని రామగిరిలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మరోసారి చాటిచెప్పింది. సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ స్కూల్‌లో 2005--06 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని భావోద్వేగ క్షణాలను పంచుకున్నారు. పాఠశాల జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సహచరులతో ఆనందంగా గడిపిన పూర్వ విద్యార్థులు, తమ జీవితానికి బలమైన పునాది వేసిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. గురువులు కూడా విద్యార్థులు ఎన్నేళ్లు గడిచినా తమను గుర్తుంచుకుని ఆహ్వానించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇటువంటి సమ్మేళనాలు పాత స్నేహాలను పునరుద్ధరించడంతో పాటు గ ు ర ు - శ ి ష ్ య ు ల అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని అ భి ప్రా య ం వ డ్డా ర ు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం అందరూ కలిసి జ్ఞాపిక ఫొటోలు దిగుతూ




చిరస్మరణీయ క్షణాలను పదిలపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక శాస్త్ర ఉపాధ్యాయురాలు నాగ శ్రీలక్ష్మి, గణిత ఉపాధ్యాయురాలు శిరీష, హిందీ ఉపాధ్యాయురాలు లక్ష్మి, పరిపాలనా విభాగానికి చెందిన సరోజ, శారీరక విద్య ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్, తెలుగు ఉపాధ్యాయుడు రామ్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. హిమవర్ష ఠాకూర్, పంజాల అవినాష్, పరపెల్లి వంశీ, ప్రియాంకతో పాటు 2005--06 బ్యాచ్‌కు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు.

# అంతరిక్ష విజ్ఞానంతో విద్యార్థుల్లో నూతన ఆలోచనలకు నాంది....





- పీఎంశ్రీ పాఠశాలలో ఇస్రో అంతరిక్ష విజ్ఞాన అవగాహన తరగతులు

సూర్యాపేట /అక్షరం న్యూస్ । నేరేడుచర్ల, జూలై 20:అక్షరం న్యూస్

పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నేరేడుచర్లలో రూట్స్ ఎడ్యుటెక్ సర్వీసెస్ స్పేస్ ట్యూటర్ ఆధ్వర్యంలో ఇస్రో అంతరిక్ష విజ్ఞాన అవగాహన తరగతులు నిర్వహించారు. విద్యార్థుల్లో అంతరిక్ష శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.స్పేస్ ట్యూటర్ ప్రతినిధులు కె. సంజీవ్ కుమార్, సి.కె. వినోద్ అంతరిక్ష పరిశోధనలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతికత, ఇస్రో విజయాలు, భారత శాస్త్రవేత్తలు సాధిస్తున్న ఘన విజయాలను విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష విజ్ఞానం భవిష్యత్ శాస్త్ర--సాంకేతిక రంగ అభివృద్ధికి ఎంత కీలకమో అవగాహన కల్పించారు.అనంతరం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా యాంటీ నార్కోటిక్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించి, “సే నో టు డ్రగ్స్ -- యెస్ టు లైఫ్” నినాదాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం. బాలు, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు ఎం. సైదులు, రషీద్ ఖాన్తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# నార్త్ కెనాల్ ద్వారా వెంటనే సాగునీరు విడుదల చేయాలి





- బీఆర్ఎస్ నాయకులు ధర్నా.
- రెండు రోజుల్లో నీరు ఇవ్వకపోతే తూము వద్ద భారీ ఆందోళన చేపడతామని హెచ్చరిక..
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్..

హనుమకొండ జిల్లా/

భీమదేవరపల్లి/జూలై 20/అక్షరం న్యూస్:-

ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల రైతులకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ముల్కనూర్ కెనాల్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఆందోళన కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా పోలీసులు జోక్యం చేసుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ నిరసనలో రైతులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 306.2 అడుగుల నీటిమట్టం ఉండి నార్త్ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయడానికి తగిన హెడ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జూన్ తొలి వారంలోనే చెరువులు నింపి రైతులకు సాగునీరు అందించాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఒక్క ఫోన్ కాల్‌తోనే సాగునీరు విడుదలయ్యేదని పేర్కొన్నారు. ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గానికి మంత్రి ఉన్నప్పటికీ రైతులకు సకాలంలో నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

రెండు రోజుల్లోగా ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయకపోతే ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల రైతులతో కలిసి కెనాల్ తూము వద్ద భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పూరు సర్పంచ్ గద్ద కుమారస్వామి, కొంద్ర రజనాచారి, శనిగరం సదానందం, నాయిని రవీందర్, మిరియాల రాజు, మాడిశెట్టి కుమారస్వామి, ధర్నా శ్రీనివాస్, మాడుగుల అశోక్, కుక్కరుకొండ రాజు, గుతుపల సతీష్, పోలు మహేందర్, రచ్చ సంపత్, కాల్వ సంపత్, గద్ద సంపత్, కొత్తకొండ రాజమౌళి, కొత్తకొండ నాగరాజు, గురు సమ్మయ్య, సండే సుధాకర్, గుడికందుల రాజు, అలుగు సంపత్, గుడికందుల బాలరాజు, గద్వాల ప్రశాంత్, బర్మ రవీందర్, పల్లవిన రమేష్, కనకం వినయ్, ఎదిలాపురం మొగిలి, ఎదిలాపురం సంపత్, వల్లెపు సుధాకర్,కొమ్ముల రవి,మాడుగుల సుభాష్, మాడుగుల నరేందర్, పుల్ల స్వామి, తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 20 / : సోమవారం రోజు ఆత్మకూరు పట్టణ కేంద్రంలో డబుల్ రోడ్డు ఒక కోటి 70 లక్షల నిధులతో పాటు అదనంగా స్థానిక హై స్కూల్ నుండి శివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు ఫీట్ల వెడల్పుతో మొత్తం 18 ఫీట్ల వెడల్పుతో నూతన సిసి రోడ్డు ఎలాంటి డివైడర్ లేకుండా నిర్మిస్తున్న రోడ్డు కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సుమారు 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి పనులను స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు .రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్,బీర్ల ఫౌండేషన్ మండల ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్,బీసీ సెల్ మండలాధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు,స్థానిక వార్డు మెంబర్లు,మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎం.ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 20 / : సోమవారం రోజు ఆలేరు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని యాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సంప్రదాయబద్ధంగా జగన్నాథ స్వామి రథాన్ని తాడుతో లాగి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే భక్తి, వినయానికి ప్రతీకగా బంగారు, వెండి చీపురుతో రథం ముందు ఊడ్చే సేవ (చేరా పహారా సేవ) నిర్వహించి స్వామివారికి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, జగన్నాథ స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రథయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని "జై జగన్నాథ" నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినీధూలు ,స్థానికపరజలు పాల్గొన్నారు...

## చిరు వ్యాపారులకు అండగా ఉంటాం -- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 20 / :

ఆలేరు పట్టణంలో గిరిజన తండాలకు చెందిన మహిళలు, చిరు వ్యాపారస్తులు సంప్రదాయ పద్ధతిలో జొన్న రొట్టెలు తయారు చేసి విక్రయిస్తున్న సందర్భంగా, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య" స్వయంగా అక్కడ ఆగి వారి వద్ద నుంచి జొన్న రొట్టెలను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా గిరిజన మహిళలతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం సాగుతున్న తీరు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సంప్రదాయ ఆహార పదార్థాలకు ప్రజల్లో మంచి ఆదరణ పెరుగుతోందని, జొన్న రొట్టెలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రజలు మరింత ప్రోత్సహించాలని సూచించారు.గిరిజన మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను పోషించడం అభినందనీయమని పేర్కొన్న బీర్ల అయిలయ్య , చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. గిరిజనులు, పేద చిరు వ్యాపారస్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తమకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు కూడా ఎమ్మెల్యే చూపిన ఆప్యాయతను అభినందిస్తూ, గిరిజన చిరు వ్యాపారుల పట్ల చూపిన ప్రోత్సాహం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి.. పోక్సో కేసు నమోదు

- పొలం మార్గంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన యువకుడు
- తల్లి ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన అశ్వారావుపేట పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 20 / అక్షరం న్యూస్ :-అశ్వారావుపేట మండలానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడు కోర్స సంతోష్ (23)పై అశ్వారావుపేట పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### బైక్‌పై తీసుకెళ్లి దారుణం

పోలీసుల వివరాల ప్రకారం.. గత నెల నుంచి బాధిత బాలిక తన బంధువుల ఇంట్లో ఉంటూ, అశ్వారావుపేటలోని ఓ ప్రైవేట్ దుకాణంలో ఉద్యోగం చేస్తోంది. ఆదివారం తన బంధువును పరామర్శించేందుకు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఆమె, సాయంత్రం ఉసిర్లగూడెం వైపు వెళ్లేందుకు నిందితుడు కోర్స సంతోష్ ను ఆశ్రయించింది . మార్గమధ్యంలో మామిళ్ల వారిగూడెం శివారులోని పొలం మార్గం లోకి వెూటార్ సైకిల్ ను మళ్లించిన నిందితుడు, అక్కడ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.




### ఇంటికి చేరాక వెలుగులోకి ఘటన

అనంతరం బాధితురాలిని గ్రామ సమీపంలో దింపి నిందితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇంటికి చేరుకున్న బాలిక ఏడుస్తుండటంతో కుటుంబ సభ్యులు ఆరా తీయగా జరిగిన విషయాన్ని వారికి వివరించింది. దీంతో బాధితురాలి తల్లి సోమవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# క్రీడా మైదానం--సెంట్రల్ లైటింగ్ పనులపై ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష





### యువతకు మెరుగైన క్రీడా వసతులే లక్ష్యం.

### నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 20 / అక్షరం న్యూస్ :-అశ్వారావుపేట పట్టణాన్ని ఆధునిక వసతులతో తీర్చిదిద్దే దిశగా చేపడుతున్న అభివృద్ధి పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబుతో కలిసి క్రీడా మైదానం, పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.

### క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

ముందుగా క్రీడా మైదానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడి మౌలిక వసతులు, క్రీడాకారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడలకు అనువుగా మైదానాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువ క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాధన చేసేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ లైటింగ్, డ్రైనేజీ, క్రీడాకారులకు విశ్రాంతి గదులు, ప్రేక్షకుల కోసం కూర్చునే ఏర్పాట్లు వంటి మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

### సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

అనంతరం పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులు, కూడళ్లలో ఏర్పాటు చేస్తున్న లైటింగ్ వ్యవస్థ ప్రజల భద్రతను మెరుగుపరచడంతో పాటు పట్టణ సౌందర్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ భవిష్యత్తులో నిర్వహణకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.

### అభివృద్ధిలో రాజీ ఉండదు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేటను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పట్టణంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. క్రీడా మైదానం అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తయితే అశ్వారావుపేటకు కొత్త రూపు వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోలా లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు మిండా హరిబాబు, జీనుగు రవీంద్ర, స్థానిక నాయకులు జూపల్లి ప్రమోద్, వెలుపుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# అర్జీలను వెంటనే పరిష్కరించాలి..

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూలై 20 అక్షరం న్యూస్ -:

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గోదావరిఖని కు చెందిన శ్రీలత తనకు నర్సింగ్ రంగంలో విద్యా అర్హత అనుభవం ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ పోస్ట్ ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన గడ్డం పద్మ, కోట ఉషశ్రీ తమ తల్లి పేరు మీద దూళికట్ట గ్రామ శివారు సర్వేనెంబర్ 591 లో ఉన్న ఎకరం 12 గుంటల భూమి తమ చెల్లెలు త ె వ ం క ె ం తెలియకుండా విక్రయించిందని ఆ పొలాలను తమ పేరు మీద విరాసత్ కింద చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగళ్ళ కుమారస్వామి గ్రామపంచాయతీ కార్యాలయం మిగులు పనులు, గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు 2023 నుంచి పెండింగ్ ఉన్నాయని, ఆ నిధులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారిని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగానే ఎల్‌నినోను ఎదుర్కోవాలి....

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.
- క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనానికే జిల్లా సమీక్షా సమావేశాలు.
- అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టాలి.
- వర్షపాతం లోటుపై ప్రతి రైతుకు స్పష్టమైన సమాచారం చేరాలి.
- గతేడాది--ఈ ఏడాది నీటి లభ్యతపై నివేదిక విడుదల చేయాలి.
- నాగార్జునసాగర్, పాలేరు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు లేదు.
- త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి.
- ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను ముందుగానే సిద్ధం చేయాలి.
- రైతు వేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను వివరించాలి.
- బోర్ల ఆధారంగా నీటి అధిక అవసరమున్న పంటలు వేయొద్దు.
- రాజీవ్ లింక్ కాలువ ద్వారా నీటి తరలింపుపై వెంటనే నివేదిక ఇవ్వాలి.



ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్ / జూలై 20 / అక్షరం న్యూస్ –: ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను శాస్త్రీయ అంచనాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు, శాఖల సమన్వయంతోనే



సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, ., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎల్‌నినో పరిస్థితులు, వర్ష పాతం, త్రాగునీటి లభ్యత, సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల ప్రణాళికలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ ఎల్‌నినో పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. జూలై 15 నాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 35 శాతం వర్షపాతం లోటు నమోదైందని, రైతులు ప్రస్తుతం పత్తి అధికంగా సాగు చేశారని, వర్షాలు వస్తే వరి పంట వేద్దామని చూస్తున్నారని, భూగర్భ జలాలు గలవారు వరి పంట సాగుకు ముందుకు వెళ్తున్నారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ భూగర్భ జలాలు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాబోయే రెండు నెలల్లో మరింత తగ్గిపోతాయని, రైతులు ఎవరు వరి పంట సాగు చేయవద్దని ఆయన కోరారు.

క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా




తెలుసుకునేందుకే జిల్లాల్లో సమీక్షా సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి పారుదల, ప్రణాళిక, వ్యవసాయ, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు కార్యాచరణను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం లోటు ఎంత, దాని ప్రభావం ఏమిటనే అంశాలపై ప్రతి రైతుకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం వద్ద ఉన్న వాస్తవ సమాచారం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత ఏడాది, ఈ ఏడాది నీటి వనరుల లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితిపై వివరాలతో ప్రణాళిక శాఖ సమగ్ర నివేదిక సిద్ధం చేసి మీడియాకు, క్షేత్రస్థాయి అధికారులకు, రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించిన మేరకు రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించుకోవచ్చో అన్ని సాంకేతిక అవకాశాలను పరిశీలించి తక్షణమే సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వర్షపాతం పరిస్థితులు, నీటి వనరుల లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను బట్టి మాత్రమే రైతులు పంటల ఎంపిక చేసుకునేలా క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, పాలేరు ఆయకట్టుకు కూడా సాగునీరు అందుబాటులో ఉండదని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. వాస్తవ పరిస్థితులను దాచకుండా అధికారులు నేరుగా రైతులతో మాట్లాడాలని సూచించారు.




ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా త్రాగునీటి వనరులు సరిపోని పరిస్థితి ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ వనరులను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే ఒక సంవత్సరం త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. భూగర్భ జలాల లభ్యత ఆధారంగా మాత్రమే పంటల ప్రణాళిక రూపొందించాలని, వరి వంటి నీటి అధిక అవసరమున్న పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. పెసర, మినుములు, కందులు, అలసంద, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను మాత్రమే రైతులు సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశము ఉన్నందున బోర్ల ఆధారంగా వరి సాగు చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.






భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిందని, నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇటువంటి తీవ్రమైన కరువు పరిస్థితులు దాదాపు 150 సంవత్సరాలకు ఒకసారి సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి మండల స్థాయి అధికారి అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశముందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరా పై కూడా ప్రభావం పడే అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో బోర్లపై ఆధారపడి నీటి అధిక అవసరమున్న పంటలను సాగు చేయకుండా రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.

రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అధికారులు మౌనంగా ఉండకుండా వాస్తవ పరిస్థితులను రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని, సమాచార ప్రసారంలో సమర్థవంతమైన విధానాన్ని అవలంబించాలని సూచించారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏమీ చేయలేదనే పరిస్థితి రాకుండా ముందుగానే స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే అది పూర్తిగా రైతుల సొంత బాధ్యతేనని స్పష్టమైన సందేశం క్షేత్రస్థాయిలో చేరాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాధ్యమైనన్ని ప్రాంతాల్లో గోదావరి బ్యాక్‌వాటర్‌ను ఎత్తిపోసి చెరువులను నింపేందుకు అవసరమైన మోటార్లు, విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఇంజినీర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ప్రస్తుతం గోదావరి నీటిని వినియోగించి చెరువులను నింపగలిగితే వచ్చే వేసవి వరకు త్రాగునీటి అవసరాలను తీర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఖరీఫ్‌లో సాగునీటికి నీరు అందుబాటులో లేని పరిస్థితుల్లో రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించాలనే అంశంపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ప్రస్తుతం వైరా, లంకా సాగర్ జలాశయాలను త్రాగునీటి అవసరాల కోసమే నింపుతున్నా మని, పాలేరు జలాశయంలో కూడా సెప్టెంబర్-2026 వరకు మాత్రమే తాగునీటి నిల్వలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి నీటిని పాలేరు జలాశయానికి తరలించే అవకాశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాబోయే మూడు నెలల పరిస్థితులకే పరిమితం కాకుండా కనీసం ఒక సంవత్సరం కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

ప్రతి మండలానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ, వ్యవసాయ, నీటిపారుదల, భూగర్భ జలాల, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో స్థానిక సమాచారాన్ని విశ్లేషించి మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.

ప్రతి మండలంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి మండలానికి సంబంధించిన ధృవీకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, జిల్లా స్థాయిలో సమగ్ర కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి వర్షపాతం, త్రాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 34 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది అని అన్నారు. జిల్లాలో చెరువులు, కుంటలు నీతో మాత్రమే ఆధారపడి ఉన్నాయని, కావున రైతుల్ని ఆయిల్ ఫామ్ సాగు కై అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటికి ఉన్న అవకాశాలపై స్పష్టమైన సమాచారాన్ని సిద్ధం చేసాం అన్నారు . సొంత బోర్లు ఉన్న రైతుల వివరాలను సేకరించి, ముఖ్యంగా సత్తుపల్లి ప్రాంతంలో అధికంగా వరి సాగు జరుగుతున్నందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని తెలిపారు.

అన్ని ప్రాంతాల్లో వరి సాగును నిరుత్సాహ పరుస్తూ కూరగాయల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన విత్తనాలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారం అధికారులకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని నీటి నిల్వలు త్రాగునీటి అవసరాల కోసమేనని, సాగునీటి కోసం కాదనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని సూచించారు.

గోదావరి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకపోవడం, భూగర్భ జలాలు కూడా వేగంగా తగ్గిపోతున్న పరిస్థితిని క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిగా వివరించి, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటల ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు, జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ తెలంగాణ జలసిరి, ఎల్ నినో సూపర్ స్థితిలో తీసుకునే చర్యలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్‌వో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఉమ్మడి ఖమ్మం జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థినికి ఊరట: ఇంటర్‌లో సీటు కేటాయించిన అధికారులు

- స్పందించిన ఐటీడీఏ పిఓ, ఆర్ సిఓ.
- ఆదివాసీ నాయకుల చొరవతో సమస్యకు పరిష్కారం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/జూలై 20/ అక్షరం న్యూస్: :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన దివ్యాంగ విద్యార్థిని కారం విద్యా శరణ్యకు ఇంటర్మీడియట్ అడ్మిషన్ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. పదో తరగతిలో 505 మార్కులు సాధించిన విద్యా శరణ్యకు వైరా గిరిజన గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం సీటు దక్కింది. అయితే, కాలేజీ హాస్టల్‌లో దివ్యాంగులకు తగిన మౌలిక సదుపాయాలు లేవనే సాకుతో కాలేజీ ప్రిన్సిపాల్ మాధవి లత అడ్మిషన్ నిరాకరించడంతో విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.? ఈ విషయం తెలుసుకున్న ఆదివాసీ సంఘాల నాయకులు వెంటనే స్పందించారు. పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, కాకా శివశంకర వరప్రసాద్‌లు గురుకులం ఐటీడీఏ పీఓ మరియు ఆర్‌సీఓల దృష్టికి సమస్యను తీసుకెళ్లి మాట్లాడారు. అధికారుల సానుకూల స్పందనతో విద్యార్థినికి పాల్వంచ (ఈఎంఆర్ఎస్ కొత్తగూడెం) లో బైపీసీ గ్రూప్‌లో సీటు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.?తమ కుమార్తెకు న్యాయం జరిగేలా సహకరించిన ఆదివాసీ నాయకులకు, అధికారులకు విద్యార్థిని తల్లిదండ్రులు కారం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని ఆదివాసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, విద్యార్థిని ఉన్నత చదువులు చదివి ముందుకు సాగాలని ఆదివాసీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు వర్స వినోద్ కుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్,మణికంఠ యూత్ ఆధ్వర్యంలో యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్ విజయవంతం




చొప్పదండి /కరీంనగర్,జులై 20 (అక్షరం న్యూస్ )

మై భారత్,మణికంఠ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్" జులై 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఐదు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించారు.ఈ ఐదు రోజులలో సుమారు 40 గ్రామాలు వెళ్ళి అక్కడి యువతకు నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవ, యువజన సంఘాల బలోపేతం,పై అవగాహన కల్పించారు.సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కార్యక్రమం ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి హాజరై మాట్లాడుతూ, యువత తమ గ్రామాలు మరియు సమాజ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, యూత్ క్లబ్‌లను మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న యువతకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రామ్ ఆర్గనైజర్ చల్లా అనూష్,చల్లా అచ్యుత్,గుంటి రాజశేఖర్,రాహుల్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామకం

చొప్పదండి /కరీంనగర్,జులై 20 (అక్షరం న్యూస్ )



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామకం అయినారు. అలాగే పన్నెండు మంది పాలక వర్గం సభ్యులుగా నియామకం అయ్యారు.

# ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలి





- **అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 20 / అక్షరం న్యూస్ -:

జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రజల నుండి అందిన వినతులు, ఫిర్యాదులను జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లా గృహనిర్మాణ సంస్థ (హౌసింగ్) ప్రాజెక్టు డైరెక్టర్‌తో కలిసి స్వీకరించి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి వినతిని సకాలంలో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే వినతులను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్ణీత గడువులోగా ప రి ష ్ క రి ం చి ద ర ఖా న ్త దా ర ు ల క ు సమాచారం అందించాలని సూచించారు.

### ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని వినతులు:

కొత్తగూడెంకు చెందిన గుగులోతు కృష్ణకుమారి తన తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం కోసం రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని విన్నవించారు. ఈ దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తదుపరి చర్యల కోసం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు.సారపాక గాంధీనగర్ గ్రామపంచాయతీకి చెందిన తన్నీరు నాగదేవి ధరణి సర్వే సమయంలో తన ఇంటి పన్ను అంచనా విలువ పొరపాటున సున్నా గా నమోదైందని, దీంతో ఇంటి పన్ను విధించడం లేదని తెలిపారు. ఇంటి పన్ను రసీదు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు తదితర సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇంటి పన్ను అంచనాను సరిచేసి పన్ను చెల్లించే అవకాశం కల్పించాలని కోరారు. ఈ వినతిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు.ఇల్లందు మండలం రొంపేడు గ్రామపంచాయతీకి చెందిన భాగ్యలక్ష్మి తాను ఎం.ఏ., బి.ఎడ్. పూర్తి చేసినప్పటికీ ఉపాధి లేక కుటుంబ పోషణ కష్టంగా మారిందని, తగిన ఉపాధి కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించి తదుపరి చర్యల కోసం జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు.జూలూరుపాడు మండలం మాచినేనిపేట గ్రామానికి చెందిన రవీందర్ సర్వే నంబర్ 228/2లో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని, ఈ వినతిని పరిశీలించిన అదనపు కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని జూలూరుపాడు తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





### సోషల్ మీడియా ఇంచార్జ్ అడుప మహేష్ హత్యను

# తీవ్రంగా ఖండించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్





వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / జూలై 20 / అక్షరం న్యూస్ -:

సోషల్ మీడియా ఇంచార్జ్ అడుప మహేష్ హత్యను తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్. నగరంలో పేటరేగిపోతున్న రౌడీ మూకల ఆగడాలు, డ్రగ్స్ తీసుకుంటున్నా రౌడీలు, రౌడీషీటర్ల సెటిల్మెంట్లు చేస్తూ నగరంలో విచ్చలవిడిగా తిరుగుతున్నారు అని అన్నారు. ముఠాలుగా ఏర్పడి వారి ఉనికిని చాటుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. అలాగే రౌడీ రాజకీయ నాయకులు వీరికి పరోక్షంగా సహకారాన్ని అందిస్తున్నట్టు తెలుస్తుందని అన్నారు. రాజకీయ నాయకులు ఏ పార్టీ వారైనా దయచేసి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించకూడదు అని పోలీసు వారు రౌడీలపై ప్రత్యేక దృష్టి సారించి సామాన్య ప్రజలను కాపాడవలెను అని అయూబ్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రౌడీలపై ఉక్కు పాదం మోపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రత్యేక దృష్టి సారించనున్నారు అని ఆయన అన్నారు. వరంగల్ ఘటనపై వారు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఆపద ఉన్న బెదిరింపులు దాడులు జరిగే పరిస్థితి ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నా సహాయ సహకారాలు ఉంటాయి అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను అని అడుప మహేష్ మరణం పార్టీకి తీరని లోటు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అడుప మహేష్ అంతిమయాత్రలో పాల్గొని శోకసముద్ర హృదయంతో స్పందించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్.




## కరీంనగర్ జిల్లా బీజేవైఎం నూతన అధ్యక్షులుగా సంగ నరేష్ నియామకం



చొప్పదండి /కరీంనగర్,జులై 20 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు గా చొప్పదండి పట్టణానికి చెందిన సంగ నరేష్ నియామకం అయ్యారు. సంగ నరేష్ గతం లో విధ్యార్థి నాయకునిగా అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్ లో పనిచేస్తూ అస్సాం రాష్ట్రం లో ఏబీవీపీ లో పనిచేసిన ఆయన తర్వాత బిజెపి లో చాలా చురుకుగా పనిచేసారు . జిల్లా బిజెపి నరేష్ పనిని గుర్తించి బిజెవైయం జిల్లా అధ్యక్షుని గా నియమించింది.తన నియామకానికి సహకరించిన పెద్దలు ,గౌరవనీయులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కి, బిజెపి కరీంనగర్ జిల్లా రథ సారథి గంగాడి క్రిష్ణా రెడ్డికి,బిజెవైయం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ కి,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కి,డిప్యుటి మేయర్ వై.సునిల్ రావుకి,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్ రావుకి,జిల్లా ప్రధాన కార్యధర్శులు మాడ వెంకట్ రెడ్డి, తాళ్ళపెల్లి శ్రీను అన్న,బత్తుల లక్ష్మినారాయణలకు బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులకు, చొప్పదండి బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదములను నరేష్ తెలియజేసారు.

## కంటిని కాపాడుకోండి



మధుమేహం అనగానే చాలామందికి రక్తంలో చకెర స్థాయిలు, ఆహార నియమాలు, గుండె లేదా కిడ్నీ సమస్యలే గుర్తొస్తాయి. కానీ, ఈ మహమ్మారి కంటి చూపును కూడా గుల్ల చేస్తుందనే విషయాన్ని చాలామంది గుర్తించరు. దయాబెటిస్ వల్ల కంటి లోపల తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ ఎక్స్‌పెరిమెంటల్ ఆప్తమాలజీ నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ దిగ్భ్రాంతికర నిజాలు వెల్లడయ్యాయి. కంటి చూపు బాగుంది కదా అని భావిస్తూ, దాదాపు 60 శాతానికి పైగా బాధితులు కంటి పరీక్షలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ పరిశోధన పేర్కొంది. దయాబెటిస్ వల్ల వచ్చే కంటి సమస్యలు ఎలాంటి నొప్పి లేదా చూపులో మార్పులు లేకుండానే ఏళ్ల తరబడి లోపల పెరిగిపోతుంటాయి. నగరాల్లోని ఐటీ ప్రొఫెషనల్స్, మధ్య వయసులు, యువతలో షుగర్ వ్యాధి వేగంగా విస్తరిస్తున్నది. సాధారణంగా మధుమేహ బాధితులు బ్లడ్, షుగర్ లెవెల్స్ తరచూ చెక్ చేయించుకుంటారు కానీ, కంటి పరీక్షల జోలికి వెళ్లరు. చూపు మసకబారడం, కళ్ల ముందు నల్లటి చుకలు రావడం లేదా చదవడంలో ఇబ్బంది తలెత్తే వరకు కంటి వైద్యుడిని సంప్రదించరు. ఇలాంటి లక్షణాలు బయటపడే సమయానికే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

రక్తంలో చకెర స్థాయిలు దీర్ఘకాలంపాటు నియంత్రణలో లేనప్పుడు, అవి కంటి లోపల ఉండే సూక్ష్మ రక్తనాళాలను దెబ్బతీస్తాయి. మనం స్పష్టంగా చూడటానికి కారణమైన రెటీనా సక్రమంగా పనిచేయాలంటే ఈ రక్తనాళాలే ఆధారం. షుగర్ తీవ్రత వల్ల ఈ నాళాలు బలహీనపడటం, వాపు రావడం లేదా రక్తం కారడం జరుగుతుంది. ప్రారంభ దశలో దీనివల్ల ఎలాంటి స్పష్టమైన హెచ్చరికలు ఉండవు. లోపల నష్టం జరుగుతున్నా సరే, బాధితుడు ఎప్పటిలాగే చదవడం, డ్రైవింగ్ చేయడం వంటి పనులు చేసుకోగలడు. మధుమేహం వల్ల కంటి శుక్లాలు, గ్లకోమాతో పాటు రెటీనా మధ్య భాగంలో వాపు వచ్చే ప్రమాదం ఉంది. దీనిని డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా అని పిలుస్తారు. ఈ సమస్యలు ముదిరితే చిన్న అక్షరాలు చదవడం, ఫోన్ వాడటం, మనుషుల ముఖాలను గుర్తుపట్టడం, రాత్రి పూట డ్రైవింగ్ చేయడం కష్టంగా మారుతుంది. అందుకే చూపు మసకబారే వరకు వేచి చూడకుండా ముందే జాగ్రత్త పడాలి. కంటి చూపు బాగున్నంత మాత్రాన కళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని అనుకోవడం పెద్ద పొరపాటు. చూపు స్పష్టంగా ఉన్నవారిలో కూడా డయాబెటిక్ రెటినోపతి అంతర్గతంగా ఉండే అవకాశం ఉంది. క్రమం తప్పకుండా రెటీనా పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి లోపలి మార్పులను ముందే పసిగట్టవచ్చు. సరైన సమయంలో చికిత్స ప్రారంభించి, షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకుంటే చూపు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చు. దయాబెటిస్ నిర్వహణ అంటే కేవలం బ్లడ్ టెస్టులు, ఇన్సులిన్, మాత్రలకే పరిమితం కాకూడదు. మూడు నెలలకొకసారి చేయించుకునే హెచ్‌బీఏ1సీ పరీక్ష ఎంత ముఖ్యమో, రెటీనా పరీక్ష కూడా అంతే ప్రధానం అని గ్రహించాలి. షుగర్ ఉన్నవారు ఏటా కనీసం ఒకసారైనా పూర్తి కంటి పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి. ఇంట్లోని వృద్ధులను ముందస్తు పరీక్షలకు తీసుకెళ్లడంలో కుటుంబ సభ్యులు చొరవ చూపాలి. ఏటా చేయించుకునే ఒకే ఒక సాధారణ కంటి పరీక్ష.. జీవితాంతం వెలుగును కాపాడుతుందనే సత్యాన్ని గ్రహించాలి.

### అతివా.. జాగ్రత్త!

యువతులను టైప్-2 దయాబెటిస్ వెంటాడుతున్నది. గతంతో పోలిస్తే.. చక్కెర వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. 'డయాబెటిస్ యూకే' ప్రచురించిన తాజా అధ్యయనం, ఈ విషయాన్ని బయటపెట్టింది. 2017 -- 2024 మధ్య కాలంలో, 40 ఏళ్లలోపు మహిళల్లో టైప్-2 దయాబెటిస్ నిర్ధారణ అయిన వారి సంఖ్య 47 శాతం పెరిగిందని ఈ అధ్యయనం వెల్లడించింది. ఇక 40-79 ఏళ్ల మధ్య వయసు గల మహిళల్లో 22 శాతం, 40 ఏళ్లలోపు పురుషులలో 34 శాతం పెరిగినట్లు తేల్చింది. గత కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా టైప్-2 మధుమేహం కేసులలో తీవ్రమైన పెరుగుదల నమోదవుతున్నదని నిపుణులు చెబుతున్నారు. అయితే, వృద్ధులతో పోలిస్తే టైప్-2 మధుమేహం ఆడవాళ్లలో చాలా వేగంగా పెరుగుతున్నదని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గర్భధారణ సమయంలో వచ్చే 'గెస్టేషనల్ దయాబెటిస్' ఇందుకు ప్రధాన కారణమని చెబుతున్నారు. గర్భిణుల్లో సాధారణంగా కనిపించే దయాబెటిస్.. ప్రసవానంతరం తగ్గిపోతుంది. కానీ, గెస్టేషనల్ దయాబెటిస్ వచ్చినవారిలో 11 శాతం మందికి ఐదేళ్లలోపే ప్రీడయాబెటిస్ వచ్చేస్తున్నదట. పదేళ్లలోపు 15 శాతం మందిని పూర్తిస్థాయి టైప్-2 మధుమేహం చుట్టుముడుతున్నదట. అంతేకాకుండా.. గెస్టేషనల్ దయాబెటిస్‌కు గురైన మహిళల్లో 57 శాతం మంది మాత్రమే వార్షిక హెచ్‌బీఏ1సీ పరీక్షలు చేయించుకుంటున్నారట. ఇలా వైద్య పరీక్షలకు దూరంగా ఉండటం కూడా ప్రమాదాన్ని పెంచుతున్నదని అధ్యయనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక సర్వేలో పాల్గొన్న మహిళల్లో 33 శాతం కన్నా ఎక్కువ మంది.. ప్రసవం తర్వాత ఆరోగ్య సంరక్షణ సేవలకు దూరమైనట్లు చెప్పుకొచ్చారు.

# పేద విద్యార్థుల చదువులపై సర్కార్ నిర్లక్ష్యం

- అజీమ్ ప్రేమ్జీ స్ఫూర్తితోనే పేదరికం దూరం.
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్.
- విద్యార్థినీలకు అజీమ్ ప్రేమ్జీ స్కాలర్‌షిప్ పత్రాలు అందజేత.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూలై 20 / అక్షరం న్యూస్ -:

ఢిల్లీకి మూటలు మోసే నాయకులకు ఇస్తున్న ప్రాధాన్యతలో కనీసం ఒక్క శాతం కేటాయించినా పేద విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష సౌజన్యంతో ఏర్పాటు చేసిన అభినందన సభలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సుల్తానాబాద్ మహిళా కళాశాల, పెద్దపల్లి మదర్ థెరిస్సా ఇంజినీర్ కళాశాల, మంథని రోష్ని డిగ్రీ కళాశాల, సుల్తానాబాద్ శ్రీ వాణి డిగ్రీ కళాశాల, పెద్దపల్లి గాయత్రి డిగ్రీ కళాశాల, పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన దాదాపు 120 మంది విద్యార్థినీలకు అజీమ్ ప్రేమ్జీ స్కాలర్‌షిప్‌ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత కుబేరుడైన అజీమ్ ప్రేమ్జీ తన సంపాదనలో కొంత భాగాన్ని పేద విద్యార్థుల, ముఖ్యంగా అమ్మాయిల ఉన్నత చదువుల కోసం వెచ్చించడం అభినందనీయంమని కొనియాడారు. కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత భాగం పేద ప్రజలకు దారబోసే గొప్ప మనసు ఆయనది అని,పెద్దపల్లి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ వ్యాప్తంగా కాలేజీ యాజమాన్యాలకు చెల్లించాల్సిన రూ.12వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా,హైకోర్టును ఆశ్రయించి యాజమాన్యాలే నేరుగా విద్యార్థుల నుండి వసూలు చేసుకోవాలని ప్రభుత్వం వాదించడం సరికాదన్నారు. బర్లు కాసుకునే కుటుంబాలు,వ్యవసాయ కూలీలు,సన్నకారు రైతుల బిడ్డలు సాంకేతిక,వైద్య రంగాలలో ఉన్నత చదువులు చదవడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతగానో ఉపయోగపడిందని గుర్తుచేశారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి, కేసీఆర్ అద్భుతంగా కొనసాగించిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం భారం మోయలేమంటూ పక్కన పెట్టడం పేద విద్యార్థుల గొంతు కోయడమేనని విమర్శించారు.పేద విద్యార్థుల చదువులను రోడ్డున పడేసే ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు,ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష,బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు సిరవేణి మీడియా ఇంచార్జ్ ఎండి.మాలిక్ వివిధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి శ్రీనివాస్, రవీందర్, కమలాకర్, కళాశాలకు చెందిన 120 మంది విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ కెనాల్ ద్వారా వెంటనే సాగునీరు విడుదల చేయాలి





- బీఆర్ఎస్ నాయకులు ధర్నా.
- రెండు రోజుల్లో నీరు ఇవ్వకపోతే తూము వద్ద భారీ ఆందోళన చేపడతామని హెచ్చరిక..

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 20/అక్షరం న్యూస్: -

ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల రైతులకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ముల్కనూర్ కెనాల్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఆందోళన కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా పోలీసులు జోక్యం చేసుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ నిరసనలో రైతులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 306.2 అడుగుల నీటిమట్టం ఉండి నార్త్ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయడానికి తగిన హెడ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జూన్ తొలి వారంలోనే చెరువులు నింపి రైతులకు సాగునీరు అందించాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఒక్క ఫోన్ కాల్‌తోనే సాగునీరు విడుదలయ్యేదని పేర్కొన్నారు. ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గానికి మంత్రి ఉన్నప్పటికీ రైతులకు సకాలంలో నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రెండు రోజుల్లోగా ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయకపోతే ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల రైతులతో కలిసి కెనాల్ తూము వద్ద భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పూరు సర్పంచ్ గద్ద కుమారస్వామి, కొండ్ర రజనాచారి, శనిగరం సదానందం, నాయిని రవీందర్, మిరియాల రాజు, మాడిశెట్టి కుమారస్వామి, ధర్నా శ్రీనివాస్, మాడుగుల అశోక్, కుక్కరుకొండ రాజు, గుతుపల సతీష్, పోలు మహేందర్, రచ్చ సంపత్, కాల్వ సంపత్, గద్ద సంపత్, కొత్తకొండ రాజమౌళి, కొత్తకొండ నాగరాజు, గురు సమ్మయ్య, సండే సుధాకర్, గుడికందుల రాజు, అలుగు సంపత్, గుడికందుల బాలరాజు, గద్వాల ప్రశాంత్, బర్మ రవీందర్, పల్లవిన రమేష్, కనకం వినయ్, ఎదిలాపురం మొగిలి, ఎదిలాపురం సంపత్, వల్లెపు సుధాకర్,కొమ్ముల రవి,మాడుగుల సుభాష్, మాడుగుల నరేందర్, తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





# గుమ్లాపూర్ నూతన గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్, జులై 20 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ప్రతీ ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.

అందువలనే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత ఎప్పుడూ పల్లెల ప్రగతి పైనే ఉంటుందని, నియోజక వర్గంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు . గుమ్లాపూర్ గ్రామంలో మొదలు పెట్టిన ఓటీ కాలువల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లె గ్రామాల ప్రజల చిరకాల వాంఛ త్వరలోనే తీరబోతుందని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ పాలక వర్గం, చొప్పదండి మున్సిపల్ పాలక వర్గం, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,గ్రామ నాయకులు మండల లక్ష్మయ్య, గణపతి రెడ్డి, మండల మునిందర్, లింగాల శంకర్ మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లయిన మూడు నెలలకే యువకుడి ఆత్మహత్య

- **భార్య వేధింపులు తట్టుకోలేక బలవన్మరణం**

ఖమ్మం,జూలై20 ఖమ్మం జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మగతనం లేదని నిత్యం భార్య వేధింపులు తట్టుకోలేక ఓ భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెళ్లయిన మూడు నెలలకే యువకుడు బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. రఘునాథపాలెం మండలం రాంక్యాతండాకు చెందిన సదర్‌లాల్ (27) తండ్రితో కలిసి మేకల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మే నెలలో హర్యాతండాకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే పెళ్లయిన మూడో రోజు నుంచే నీకు మగతనం లేదంటూ భార్య అవమానించడం, మానసికంగా వేధించడం మొదలుపెట్టింది.ఇటీవల సీత్లా పండుగ సందర్భంగా అత్తారింటికి వెళ్తే.. అక్కడ తన కుటుంబసభ్యులతో కలిసి మరోసారి సదర్‌లాల్‌ను భార్య అవమానించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు ఇంటికొచ్చి బాధపడ్డాడు. తర్వాత అక్క దగ్గరకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి.. బయటకు వెళ్లి చనిపోతున్నానని బావకు ఫోన్ చేసి చెప్పాడు. అలాగే అతని లొకేషన్‌ను షేర్ చేశాడు. కంగారుపడిన కుటుంబసభ్యులు వెంటనే వి.వెంకటాయపాలెం కాల్వ దగ్గరకు వెళ్లి చూడగా.. అక్కడ సదర్‌లాల్ బైక్, ఫోన్, కలుపుమందు డబ్బా కనిపించాయి. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కాల్వలో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. అయితే పెళ్లికి ముందే సదరు యువతి మరో వ్యక్తితో ప్రేమలో ఉందని.. పెళ్లయ్యాక కూడా అతనితో సంబంధం కొనసాగించేందుకే సదర్‌లాల్‌కు మగతనం లేదని ఆరోపణలు చేసిందని కుటుంబసభ్యులు ఆరోపించారు. యువతి ఆరోపణలతో పంచాయతీ పెడితే.. మెడికల్ టెస్ట్‌లు చేయించామని వారు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మూడు కాదు..ఒక్క దాంట్లో గెలిచి చూపండి

- **మరోమారు బిజెపి నేతలకు రాజాసింగ్ సవాల్**

హైదరాబాద్,జూలై20 నగరంలో మూడు కార్పోరేషన్లు గెలుస్తామని బిజెపి నేతలు ప్రకటించడాన్ని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఎద్దేవా చేశారు. మూడు కాదు..ఒక్కటైనా గెలిచి చూపాలని విమర్శలు గుప్పించారు. రాష్ట్ట్రంలో బిజెపి నేతల తీరుపై, రాష్ట్రంలో బీజేపీ పరిస్థితిపై ఆ పార్టీ బహిష్కృత నేత రాజాసింగ్ సెటైర్లు వేశారు. బండి సంజయ్, ఈటల కలిస్తే పార్టీ అధికారంలోకి వస్తుందా.. అని పార్టీ రాష్ట్ర నేతలను ప్రశ్నించారు. వారి మధ్య సమస్యలు ఉండవచ్చని, పార్టీలో సీనియర్ నేతలు, కార్యకర్తల పరిస్థితి ఏంటని నిలదీశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు కార్పొరేషన్‌లు గెలుస్తామని చెబుతున్నారని, ఒక్క కార్పొరేషన్‌లో సగం సీట్లయినా గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. బీజేపీలో కొందరికి అధ్యక్ష పదవి దక్కకుండా చేసేందుకే రాంచందర్‌రావును కూర్చొబెట్టారని పేర్కొన్నారు. రాంచందర్‌రావు చేతులు కట్టేసి పని చేయమంటే ఎట్లా..? అంటూ ప్రశ్నించారు. రాంచందర్‌రావు ఎంత బాధలో ఉన్నారో తెలుసని, ఒకరు చెప్పినట్టు పని చేయాలంటే ఎలా చేస్తారంటూ పరోక్షంగా కిషన్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నేతల్లో సయోధ్య లేదని, అలాగే, పార్టీ పటిష్టతపై అవగాహన లేదన్నారు.

## నత్తనడకన సర్ డిజిటైలేషన్

- **కేవలం 65 శాతం మాత్రమే పూర్తయినట్లు సమాచారం**

హైదరాబాద్,జూలై20 రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియకు సంబంధించిన డిజిటలైజేషన్ నత్తనడకన సాగుతున్నది. మరోవైపు అధికారులేమో 90 శాతం పూర్తయిందంటూ ప్రకటనలు ఇస్తున్నారు. బిఎల్‌వోలు తమ ఇంటికి రాలేదని, తమకు ఫారాలు ఇవ్వలేదని పలుచోట్ల నుంచి వరుస ఫిర్యాదులు అందుతున్నాయి. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ఫారమ్ ల పంపిణీ దాదాపు పూర్తయినప్పటికీ వాటికి సంబంధించిన ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పక్రియ మందకొడిగా నడుస్తున్నది. ఆదివారం సాయంత్రం వరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) కార్యాలయానికి అందిన గణాంకాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా 2,19,23, 435 ఈఎఫ్‌ల 64.81 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది. గ్రామీణ జిల్లాలతో పోలిస్తే ఎకువ ఓటర్లున్న నగర, ఐటీ కారిడార్ పరిధిలోని జిల్లాల్లో ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ మెల్లగా సాగుతున్నది. మేడ్చల్ మలాజిగిరి జిల్లాలో అత్యంత తకువగా 37.30శాతం ఈఎఫ్‌లు మాత్రమే డిజిటలైజ్ కాగా, హైదరాబాద్ జిల్లాలో 39.59శాతం , రంగారెడ్డి జిల్లాలో 48.52శాతం ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ పూర్తయింది. వీటితో పోలిస్తే గ్రామీణ జిల్లాలు చాలా ముందంజలో ఉన్నాయి. ఇప్పటివరకు 88.43? ఈఎఫ్‌ల డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో సిద్దిపేట (83.55శాతం), నల్లగొండ (82.74శాతం), కుమ్రంభీం ఆసిఫాబాద్ (81.63శాతం) జిల్లాలు ఉన్నాయి.

## అభిజిత్ దీప్కే అరెస్ట్ వార్తలు

**పుకార్లను నమ్మవద్దని ఢిల్లీ పోలీసుల వెల్లడి**

న్యూఢిల్లీ,జూలై20 కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) అధ్యక్షుడు అభిజిత్ దీప్కేను అరెస్ట్ చేశారంటూ వస్తున్న వార్తలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, అసత్య ప్రచారాలను నమ్మ వద్దని ప్రజలకు వారు స్పష్టం చేశారు. అభిజిత్ దీప్కే .. జంతర్ మంతర్ ధర్నా పాయింట్ వద్ద ఉన్నారని ఢిల్లీ పోలీసులు వివరించారు. అభిజిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం కానీ.. అరెస్ట్ చేయడం కానీ జరగలేదని కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలోని లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ నేపథ్యంలో సోమవారం చలో పార్లమెంట్‌కు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఈ యాత్రకు ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఈ యాత్రలో భారీగా యువత పాల్గొంది. ఈ యాత్రను అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ భారీగా ఏర్పాట్లు చేశారు. అయినా నిరసనకారులు భారీ సంఖ్యలో పార్లమెంట్ వైపునకు దూసుకెళ్లారు. వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. భాష్పవాయుగోళాలు ప్రయోగించారు. దీంతో నిరసనకార్లు.. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇంకోవైపు ఈ యాత్రలో పాల్గొన్న సోనమ్ వాంగ్ చుక్ భార్య గీతాంజలి జుట్టు పట్టుకుని ఢిల్లీ పోలీసులు లాగారు. దీంతో గీతాంజలిపై పోలీసులు దాడి చేశారంటూ సీజేపీ ఆరోపించింది. ఈ ర్యాలీలో పాల్గొన్న 12 ఏళ్ల బాలికపై పోలీసులు దాడి చేశారని.. దీంతో ఆమె తల పగిలిందని వివరించింది. మరో 40 నుంచి 50 మంది సీజేపీ కార్యకర్తల తలలు పగిలిపోయాయని కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. దీంతో పార్లమెంట్, జంతర్ మంతర్‌తోపాటు ఢిల్లీలోని వివిధ ముఖ్య ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. జూన్ 28వ తేదీ నుంచి నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శనివారం బలవంతంగా సప్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన చలో పార్లమెంట్ యాత్రకు ఆయన మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే.

# ప్రజాగొంతుకపై అంకుశం !

హైదరాబాద్,జూలై20 దేశంలో ఆందోళనలను పట్టించుకునేందుకు పాలకులకు తీరిక లేకుండా పోయింది. కేంద్రంలోని ప్రభుత్వమైనా, రాష్టాల్రోని వివిధ పార్టీల నేతృత్వంలో ఉన్న ప్రభుత్వాలకైనా ఇది కనపడడం లేదు. అన్నా హజారే లాంటి వారు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే స్థితిలతో పాలకులు లేరు. రాజకీయ అవినీతిపై ఆయన యుద్ధం చేస్తున్నా, ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. తాజాగా సామాజిక కార్యకర్త, విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇరవైరోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆమరణ దీక్షలో ఉన్నారు. ఆయన ఎందుకు దీక్ష చేస్తున్నారు.. ఎందుకు నిరసనలకు దిగారన్న కనీస ఆలోచన కూడా చేసే పరిస్థితిలో కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం లేదు. ఎన్‌డిఎకు మద్దతు ఇస్తున్న పార్టీలు కూడా కిమ్మనడం లేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో పనికిరాదు. మొత్తంగా పోటీ పరీక్షల విశ్వసనీయత దెబ్బతినివున్న పరిస్థితుల్లో ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సంస్కరణలపై మాట్లాడటా నికీ, తగిన చర్యలు చేపట్టడానికీ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. ప్రజల పక్షాన నిరశనలు, ఉద్యమాలు చేయడం వాంగ్‌చుక్‌కు కొత్తకాదు. రేపోమాపో ఆయన దీక్ష విరమించినా ఎవరూ దానిని వైఫల్యంగా భావించరు. కానీ, నెలన్నరనుంచి సాగుతున్న ఈ ఉద్యమాన్ని బేఖాతరు చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ఠతెస్తుంది, మానవత్వం, జవాబుదారీతనం కొరవడ్డాయన్న అభిప్రాయానికి తావిస్తుంది. శాంతియు తంగా సాగుతున్న నిరసనను అలాగే ముగిసేట్టు చూడాల్సిన బాధ్యత ఇరుపక్షాలపైనా ఉంది. కొందరు నిస్వార్థ పరులు దేశం కోసం ఏదో చేయాలన్న తపనలో ఉంటారు. వారు తమ ఆకాంక్షను నిరసలన ద్వారా తెలియచేస్తారు. వాటిని గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదు. తాజాగా సోనమ్ వాంగ్ చుక్ దీక్ష ఈ కోవలోకే వస్తుంది. నీట్ తప్పిదాలకు బాధ్యత వహిస్తూ కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో వాంగ్‌చురక్ దీక్షకు దిగారు. నిజానికి సోనమ్ ను పిలిచి మాట్లాడవచ్చు. లూఏదా ఆయన దీక్షను విరమించేలా, ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించ వచ్చు. కానీ ప్రభుత్వం అలా చేయకుండా యాన దీక్ష భగ్నానికి యత్నించింది. అంటే దీక్షలను కూడా తట్టుకునే స్థితిలో పాలకులు లేరని



గుర్తించాలి. 1984లో లద్దాఖ్ వాసులకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ వాంగ్‌చుక్ తండ్రి వాంగ్యాల్ ఇలాగే దీక్షకు దిగితే నాటి ప్రధాని ఇందిరాగాంధీ స్వయంగా లెహ్ వెళ్ళి, డిమాండ్లు నెరవేరుస్తానని హామీ ఇచ్చి దీక్ష విరమింపచేసిన విషయం మరచిపోరాదు. 2011లో సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే దీక్ష సందర్భంలోనూ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మానవతా దృక్పథంతో వ్యవహరించారు. అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ చర్చించడం ద్వారా పెద్దమనసు చాటుకున్నారు. వాంగ్‌చుక్ ఈ దీక్షకు దిగడానికి బీజేపీమీద ఆయనకు ఉన్న పాతకక్షలే కారణమంటూ కొన్ని హిందీ చానెళ్ళలోనూ, సోషల్ మీడియాలోనూ బురదజల్లే పని జోరుగా సాగడం దారుణం కాక మరోటి కాదు. ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించిందని, పదికేజీలకు పైగా బరువు తగ్గారని, దీక్షసాగితే కీలక అవయవాల పై దుష్ప్రభావాలు తప్పవని వైద్యబృందం హెచ్చరించడంతో పోలీసులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఈ పనిచేసే ముందు వాంగ్‌చుక్‌తో మాట్లాడివుంటే పాలక పార్టీ పెద్దల గౌరవం తగ్గేది ఏమీ లేదు.. ఆయన ప్రాణానికి ప్రమాదం ఉన్నది కనుక, దీక్ష విరమింపచేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేస్తూ, ప్రతీ పౌరుడి ప్రాణమూ విలువైనదేనని, వాంగ్‌చుక్‌కు ప్రభుత్వ వైద్యులతో నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ, వైద్యపరమైన చర్యలన్నీ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఆయనతోపాటుగా ఆమరణదీక్షలో ఉన్న ముగ్గురు విద్యార్థినేతల ఆరోగ్యం బాగా దిగజారిందని, తక్షణమే దీక్షవిరమించాల్సిందిగా ఒకరిని వైద్యులు హెచ్చరించినట్టుగా వార్తలు వస్తున్నాయి. వాంగ్‌చుక్ మాత్రం తాను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోన గట్టిగానే ఉన్నానని హామీ ఇస్తున్నారు. తనను దీక్ష విరమించుకోవాలని ఒత్తిడి చేయవద్దని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వాంగ్‌చుక్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా, పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయినా, ఎన్‌డిఎ పక్షనేతలు ఎవ్వరు కూడా వాంగ్‌చుక్‌ను పలకరించలేదు. ఆయన పక్షాన నిలవడానికి వారికి ధైర్యం లేకుండాపోయింది. దీక్షాస్థలిని సందర్శించి మద్దతు ప్రకటిస్తున్న ప్రముఖులు, నేతలు లేకపోలేదు. కొందరు స్వయంగా వచ్చి సంఘీభావం ప్రకటిస్తే, బీజేపీ ప్రభుత్వ కఠినవైఖరిని పలు వేదికలద్వారా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. నీట్ వైఫల్యం మీద స్వయంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ, ధర్మేంద్రప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ, కాస్తంత ఆలస్యంగానైనా వాంగ్‌చుక్ పక్షాన మాట్లాడుతోంది. ఇకపోతే లద్దాఖ్‌కు రాష్ట్రహోదా, ఆరో షెడ్యూల్ రక్షణల కోసం గత ఏడాది వాంగ్‌చుక్ సుదీర్ఘపోరాటం చేసినప్పుడు కూడా ప్రభుత్వం ఏమాత్రం లక్ష్యపెట్టలేదు. పైగా, హింసను ప్రేరేపించారన్న ఆరోపణలతో, ఆయన మీద జాతీయ భద్రతాచట్టాన్ని ప్రయోగించి, జైల్లో పడేశారు. 170 రోజులు జైల్లో ఉన్నాక, సుప్రీంకోర్టులో కేసు చివరివిడత విచారణకు రెండురోజుల ముందు ప్రభుత్వం ఆయనను విడుదలచేసింది. దానితోపాటు, ఆయనను అరెస్టుచేయడానికి ప్రాతిపదికలుగా వాడిన పాకిస్థాన్‌తో సంబంధాలు, అనుమానాస్పద విదేశీపర్యటనలు, అక్రమ విరాళాల సేకరణ ఇత్యాది ఆరోపణలను కూడా గాలికి వదిలేసింది. ఓ రకంగా ప్రజల గొంతుకపై పాలకులు అంకుశం దింపుతున్నారు. తాముకోరుకున్నట్లుగా పాలన సాగిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం లేదు. ఇందుకు తాజా ఘటనలే నిదర్శనం.

# జాతీయ పోలీస్ అకాడమిలో లైంగిక వేధింపుల వ్యవహారం

- **ట్రైనీ ఐపిఎస్‌ను సస్పెండ్ చేస్తూ.. ఆదేశాలు జారీ**
- **ఆత్మతహత్యకు యత్నంచిన ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి**

హైదరాబాద్,జూలై20 లైంగిక ఆరోపణల నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారం ఉత్కంఠగా మారింది. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమిలో లైంగిక వేధింపుల కేసులో ఊహించని పరిణామం ఎదురైంది. ఓ వైపు ఆయనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకోగా,మరోవైపు ఆయన ఆత్మహత్యకు పాల్పడగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్ నేషనల్ అకాడమీ చర్యలు తీసుకుంది. కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. నేషనల్ పోలీస్ అకాడమీ ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం మేరకు ఉదయ్ కృష్ణా రెడ్డిని ఎన్‌పీఏ నుంచి అధికారులు పంపించేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి ప్రవర్తన గురించి మొదట ఎన్‌పీఏ అధికారులకు మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు చేశారు. సీసీటీవీ కెమెరాల ఆధారాలతో పాటు అన్ని ఆధారాలు సేకరించాక ఉదయ్ కృష్ణారెడ్డిపై ఆరోపణలు నిజమేనని ప్రివిలేజ్ కమిటీ నిర్ధారించింది. దీంతో తక్షణమే పోలీస్ అకాడమీ నుంచి నుంచి సస్పెండ్ చేస్తూ ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సర్వీస్‌లో జాయినింగ్‌కు సంబంధించి డీవోపీటీ దే తుది నిర్ణయం అని నేషనల్ పోలీస్ అకాడమీ అధికారులు చెబుతున్నారు. ఇదిలావుండగానే ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. ఎర్రగడ్డలోని ఓ



ప్రైవేట్ ఆస్పత్రిలో కృష్ణారెడ్డికి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం కృష్ణారెడ్డిపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నాడంటూ మరో మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు చేశారు. దీంతో అత్తాపూర్ పోలీసులు కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారు. ఈ అంశంపై ఎనిమిది రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ ట్రైనీ ఐపీఎస్‌కు పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. అయితే ఈ ఘటన అనంతరం సొంతూరుకు వెళ్లిపోయిన కృష్ణారెడ్డి.. ఆదివారం సాయంత్రం మోతీనగర్‌లోని స్నేహితుడి ఇంటికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించి అతన్ని ఎర్రగడ్డలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. కాగా, ఆత్మహత్యకు ముందు తన తప్పేమీ లేదని ఉదయ్ కృష్ణారెడ్డి వాట్సాప్ స్టేటస్ పెట్టడం గమనార్హం.తనతోపాటు శిక్షణ పొందుతున్న తోటి ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఈ ఏడాది జూన్ 23 నుంచి తనను లైంగికంగా వేధిస్తున్నాడని, వాట్సాప్ ద్వారా అసభ్యకర మెసేజ్‌లు పంపి బూతులు తిడుతున్నాడని ఓ మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి రహస్యంగా తన వ్యక్తిగత ప్రైవేట్ వీడియోలను చిత్రీకరించి తీవ్రంగా బెదిరిస్తున్నాడని, ఆ వీడియోలను తన భర్తకు పంపి మానసికంగా వేధించడంతోపాటు వాటిని సోషల్ మీడియాలో పెడతానంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల తనను బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి ప్రైవేట్ భాగాలను తాకుతూ లైంగిక వేధింపులకు పాల్పడటంతోపాటు చంపేందుకు ప్రయత్నించాడని, మెడపై కత్తి పెట్టి ఆ గది నుంచి బయటకు వెళ్లకుండా నిర్బంధించాడని ఆ అధికారి ఆరోపించారు. దీంతో ఉదయ్ కృష్ణారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు.. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మహిళా ఐపీఎస్ ట్రైనీ చేసిన ఆరోపణలు నిజమని ప్రివిలేజ్ కమిటీ నిర్ధారించింది. ఈ కమిటీ నిర్ణయంతో జాతీయ పోలీస్ అకాడమీ నుంచి ఉదయ్ కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. దీంతో మనస్తాపానికి గురైన ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించాడు. దీనికి ముందు తన తప్పేమీ లేదంటూ వాట్సాప్‌లో స్టేటస్ పెట్టాడు. ఇప్పుడు ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# నా పని స్టేడియం లోపలే ఉంది

- వారి పని బయట చేస్తున్నారు
- తన రిటైర్మెంట్ పై రోహిత్ శర్మ



ఇంగ్లాండ్‌తో జరిగే మూడో వన్డే తర్వాత భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించనున్నారని గత కొన్ని రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. బీసీసీఐ అతడికి ముందే చెప్పిందని, దాంతో హిట్ మ్యాన్ వన్డే వరల్డ్ కప్ 2027 ప్రాబబుల్స్ లో కూడా ఉండడని చర్చ జరిగింది. కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్టర్ అజిత్ అగార్కర్ సైతం రోహిత్ శర్మతో మాట్లాడటం పూర్తయిందని.. రిటైర్మెంట్ ప్రకటించడమా.. లేక వన్డే వరల్డ్ కప్ రేసులో లేడని తేలిపోవడమో జరగుతుందని అంతా అనుకున్నారు. తన కెరీర్ మొదలుపెట్టినప్పటి నుంచి రిటైర్మెంట్ వార్తలు వింటూనే ఉన్నానని, వారిని మనం అడ్డుకోలేం అని.. స్టేడియం బయట కొందరికి చాలా మజాగా ఉంటుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా ఈ వార్తలను ఇదివరకే ఖండించారు. 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో రోహిత్ భాగం అవుతారా లేదా అనే విషయంపై ఆయన క్లారిటీ ఇవ్వలేదు. తాను రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు వచ్చిన వార్తలపై రోహిత్ శర్మ తొలిసారి స్పందించారు. లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో, చివరి వన్డే ముగిసిన తర్వాత రోహిత్ తనపై వచ్చిన వదంతులపై తనదైన శైలిలో స్పందించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ (138 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్) సాధించాడు. లార్డ్స్ మైదానంలో వన్డే సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. భారత ఓపెనర్ రోహిత్ 110 బంతుల్లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు బాది స్కోరు బోర్డును నడిపించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 147 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశాడు. ఆ తర్వాత ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీతో కలిసి కూడా శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు రోహిత్. అయితే భారత్ ఈ మ్యాచ్‌లో చివరివరకూ పోరాడి ఓడిపోయింది. రోహిత్ శర్మ మాట్లాడుతూ 'మేం బర్మింగ్‌హామ్‌లో విజయంతో మంచి ప్రారంభాన్ని అందుకున్నాం. కానీ రెండో వన్డే జరిగిన కార్డిఫ్‌లో ఓడిపోయాం. ఈ రోజు బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించడంతో విజయంపై ఆశలు పెట్టుకున్నాం. చివరివరకూ పోరాడి మళ్లీ ఓడిపోయామని' అన్నాడు. నాకు తెలిసిన పని బాగా బ్యాటింగ్ చేయడం. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం. నేను అరంగేట్రం చేసినప్పటి నుండి ఇలాంటి వార్తలు వస్తూనే ఉన్నాయి. భారత్‌కు ఆడుతున్నంత కాలం ఇలాంటి మాటలు వింటూనే వచ్చాను. ఇవేవీ నాకు ముఖ్యం కాదు. మైదానంలో బరిలోకి దిగి పరుగులు చేస్తున్నానా లేదా అనేది మాత్రమే నాకు ముఖ్యం. నేను నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రతీసారి ప్రయత్నిస్తాను. జట్ట విజయంలో నా వంతు పాత్ర పోషించడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం దానిపైనే ఫోకస్ చేశాను. కొందరు మైదానం బయట నా గురించి ఏవో ప్రచారం చేస్తుంటారు. వాటిని అలాగే జరగనివ్వండి, ఇవి లేకపోతే జీవితంలో మజానే ఉండదు. నా పని స్టేడియం లోపలే ఉంది. వారి పని బయట చేస్తున్నారని' రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ డిసైడ్ చేసే చివరి వన్డేలో మంచి ఆరంభం లభించినప్పటికీ ఓడిపోవడంతో నిరాశ చెందాను. మేం కొన్ని రన్స్ తక్కువగా చేశాం. బౌలింగ్ విషయానికి వస్తే, ఎక్కువ వన్డే క్రికెట్ ఆడని ఆటగాళ్లు చాలా మంది ఉన్నారని అందరూ అర్థం చేసుకోవాలి. వారికి సెటిల్ కావడానికి కొంత సమయం ఇవ్వాలి. ఇంగ్లాండ్‌లో ఆడటం తనకు చాలా ఇష్టమని, అయితే లార్డ్స్ వన్డే ఇన్నింగ్స్‌ను బాగా ఎంజాయ్ చేశానని, కానీ మ్యాచ్ రిజల్ట్ నిరాశకు గురిచేసిందని అన్నారు.

## ఆ ఇద్దరికీ రెండు నెలల బ్రేక్!?



ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ముగించింది. ఆదివారం ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన మూడో వన్డేలో 27 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. రోహిత్ శర్మ(110 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లతో 138) సెంచరీతో చెలరేగినా.. విరాట్ కోహ్లీ(74), శుభ్‌మన్ గిల్(77) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. దాంతో ఈ మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ 2–1తో కైవసం చేసుకుంది. దాంతో 7 ఏళ్ల తర్వాత భారత్‌పై ఇంగ్లండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ముగియడంతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మరో 2 నెలల పాటు ఆటకు దూరంగా ఉండనున్నారు. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్‌ను సొంతగడ్డపై వెస్టిండీస్‌తో ఆడనుంది. సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తో ఈ మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో, రెండో మ్యాచ్ సెప్టెంబర్ 30 గౌహతి వేదికగా.. మూడో వన్డే అక్టోబర్ 3 న్యూ ఛడీగఢ్‌లో జరగనుంది. ఈ రెండు నెలల బ్రేక్ సమయంలో టీమిండియా.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్, శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో సొంతగడ్డపై మూడు వన్డేల సిరీస్, ఐదు టీ20ల సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ చివర్లో ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టీ20ల సిరీస్ కోసం టీమిండియా.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. న్యూజిలాండ్ పర్యటన తర్వాత భారత్ ఎక్కువ వన్డే సిరీస్‌లు ఆడనుంది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఇది కొనసాగనుంది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్‌లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీలు.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా ఈ ఇద్దరూ కొనసాగుతున్నారు. కోహ్లీ నిలకడగా రాణిస్తుండగా.. రోహిత్ శర్మ కూడా తన బ్యాట్‌తో విమర్శలకు చెక్ పెట్టాడు. వన్డే ప్రపంచకప్ ఆడే సత్తా తనలో ఇంకా ఉందని స్పష్టం చేశాడు. ఈ ఖాళీ సమయంలో రిథమ్ కోల్పోకుండా కోహ్లీ, రోహిత్‌లు ప్రాక్టీస్ చేయనున్నారు.


## వరుస సినిమాలతో మమతా బైజు బిజీ



'ప్రేమలు' సినిమాతో సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన అందాలభామ మమితాబైజు ఇప్పుడు అన్ని భాషల్నీ కవర్ చేస్తూ వరుసపెట్టి సినిమాలు చేస్తున్నది. అగ్రహీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి ఆమె నటించిన 'జననాయగన్' చిత్రం ఈ నెల 23న విడుదలకానున్న విషయం తెలిసిందే. ఇక సూర్యతో ఆమె నటించిన తెలుగు సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్ట్ 14న విడుదల కానున్నట్టు తెలుస్తున్నది. దర్శకుడు వెంకీ అట్లూరి ఫ్యామిలీ, లవ్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ఇక మలయాళంలో మమితా నటించిన 'బెత్లెహం కుటుంబ యూనిట్' ఆగస్ట్ 21న రిలీజ్ కానుంది. ఫహాత్ ఫాజిల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మమత సరికొత్త పాత్రలో కనిపించనున్నది. నివిన్ పౌలీ హీరో. ఈ విధంగా విజయ్, సూర్య, నివిన్‌పౌలీ వంటి ప్రముఖ నటుల సినిమాల్లో నటిస్తూ అద్భుతమైన కెరీర్‌ని కొనసాగిస్తున్నది మమితా బైజు.

## సోషల్ మీడియాకు దూరంగా ఉంటే..హాయిగా ఉంది

**నటి ఐశ్వర్య లక్ష్మి వెల్లడి**



సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల ప్రాణం హాయిగా ఉందని కేరళ సోయగం ఐశ్వర్య లక్ష్మి అన్నారు. తాజా ఇంటర్వ్యూలో తాను చేస్తున్న సినిమాల గురించి, సోషల్ మీడియా గురించి ఆసక్తికరంగా మాట్లాడారామె. 'ఒకప్పుడు సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండేదాన్ని. కానీ నా ఫొటోలు మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కామెంట్లు పెట్టి కొందరు నన్ను బాధపెట్టారు. వాళ్ల వల్ల అంతా నన్ను ద్వేషిస్తున్నట్టు అనిపించేది. ఇప్పుడు సోషల్‌మీడియాకు దూరంగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉంటున్నా. వందకోట్లు ఇచ్చినా మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం పోను' అంటూ తెగేసి చెప్పింది ఐశ్వర్య లక్ష్మి. తన తాజా సినిమా 'గట్టాకుస్తీ 2' గురించి మాట్లాడుతూ 'గట్టాకుస్తీ 2' మంచి విజయం సాధించిందని అంతా అంటుంటే ఆనందంగా ఉంది. స్త్రీ,పురుష సమానత్వాన్ని ప్రతిబింబించే సినిమా అది. అందుకే అది నా మనసుకు దగ్గరైన సినిమా.' అంటూ ఐశ్వర్యలక్ష్మి ఆనందం వెలిబుచ్చింది. ప్రస్తుతం ఓ ఫీమేల్ సెంట్రిక్ మూవీలో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నది ఐశ్వర్యలక్ష్మి. 'తీవియన్ పాట్రు', 'లవ్' అనే వెబ్ సిరీస్‌లు కూడా ఈ అమ్మడి చేతిలో ఉన్నాయి. త్వరలో తెలుగు ప్రేక్షకులను కూడా ఈ అందాలభామ పలకరించనున్నదని టాక్.

## బౌలర్ల ప్రవర్తనపై కెప్టెన్ గిల్ అసంతృప్తి



ఇంగ్లాండ్‌తో జరిగిన త్రీ–మ్యాచుల వన్డే సిరీస్ లో 1–2 తేడాతో ఓటమిపాలైన తర్వాత ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ టీమ్ బౌలర్ల ఫిట్‌నెస్ లెవెల్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం లార్డ్స్ వేదికగా జరిగిన క్రూషియల్ థర్డ్ వన్డేలో ఇండియా 27 రన్స్ తేడాతో ఓడిపోయి సిరీస్ ను చేజార్చుకుంది. ప్రతీ రెండు, మూడు మ్యాచ్ ల తర్వాత బౌలర్లు ఇంజ్యూరీ బ్రేక్‌డౌన్ కావడంపై గిల్ ప్రశ్నించాడు. నెక్స్ట్ ఇయర్ సౌతాఫ్రికాలో జరగబోయే మోస్ట్ ఇంపార్టెంట్ వన్డే వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నమెంట్ కు ముందు ప్లేయర్లు తమ ఫిట్‌నెస్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా లేదా అని సందేహం వ్యక్తం చేశాడు. సిరీస్ స్టార్ట్ అవ్వడానికి ముందే స్టార్ పేస్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, నితీష్ రెడ్డి గాయాల వల్ల కంప్లీట్ గా దూరమయ్యారని గుర్తుచేశాడు. గాయాల సమస్య ఇక్కడితో ఆగలేదు. యంగ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా టీ20 సిరీస్ లో హ్యామ్‌స్ట్రింగ్ టియర్ కి గురై వన్డే సిరీస్ నుంచి తప్పుకున్నాడు. సెకండ్ వన్డే లో వాషింగ్టన్ సుందర్ హ్యామ్‌స్ట్రింగ్ ప్రాబ్లెమ్ తో బాధపడగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంపాక్ట్ ఇంజ్యూరీకి గురై డిసైడర్ థర్డ్ మ్యాచ్ కు దూరమయ్యాడు. "ఇవి ఖచ్చితంగా ఆలోచించాల్సిన బిగ్ ఇష్యూస్" అని గిల్ ఓపెన్ గా ఒప్పుకున్నాడు. "మేము అనౌన్స్ చేసిన ఫస్ట్ స్క్వాడ్ లో నుంచి దాదాపు ఫైవ్ మెంబర్స్ ఈ లాస్ట్ మ్యాచ్ లో ఆడలేదు. ఒక ప్లేయర్ గాయపడితే డిఫరెంట్ కాంబినేషన్ ట్రై చేయొచ్చు, కానీ ప్రతీ మ్యాచ్ తర్వాత ఒక ప్లేయర్ మిస్ అవుతుంటే మేము కీ ట్రిక్స్ ను మిస్ అవుతున్నట్లే" అని కెప్టెన్ క్లియర్ గా చెప్పాడు.వచ్చే ఏడు సౌతాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ లో ఇండియా ఫైనల్ వరకు వెళ్తే వరుసగా 11 మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. ఒక చిన్న సిరీస్ లోనే టూ లేదా త్రీ మ్యాచ్ లు కంప్లీట్ చేయలేకపోతున్న ప్లేయర్లు, అక్కడ 11 మ్యాచ్ లు ఎలా ఆడతారని గిల్ ఆందోళన చెందాడు. "వరల్డ్ కప్ దృష్టిలో ఉంచుకుంటే మేము కంటిన్యూస్ గా 11 మ్యాచ్ లు ఆడాలి. కానీ ఇక్కడ మన ప్లేయర్లు కనీసం 2–3 మ్యాచ్ ల సిరీస్ ను కూడా ప్రాపర్ గా ఫినిష్ చేయలేకపోతున్నారు. ప్లేయర్లు కంటిన్యూస్ గా మ్యాచ్ లు ఆడలేకపోవడం చాలా పెద్ద మైనస్" అని గిల్ వ్యాఖ్యానించాడు. ఎవరి పేరు ఎత్తనప్పటికీ, మ్యాచ్ జరగబోయే రోజు ఉదయాన్నే కొందరు ప్లేయర్లు అన్‌ఫిట్ అని రిపోర్ట్ చేయడంపై గిల్ తీవ్రంగా కలవరపడ్డాడు. "ప్లేయర్లు ఒకట్రెండు మ్యాచ్ లు ఆడతారు. మ్యాచ్ ఉన్న రోజు మార్నింగ్ వచ్చి నిగిల్ ఉందంటే, మేము కంప్లీట్ డిఫరెంట్ కాంబినేషన్ తో వెళ్లాల్సి వస్తుంది. ఒక ప్లేయర్ 80 పర్సెంట్ మాత్రమే ఫిట్ గా ఉన్నప్పుడు, ఫైవ్ బౌలర్ల ఆప్షన్ తో వెళ్లడం చాలా రిస్క్ విత్ డిఫికల్ట్. ఒక గ్రూప్ గా మన టీమ్ ఫిట్‌నెస్ లెవెల్స్ ను ఖచ్చితంగా ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని నేను బలంగా నమ్ముతున్నా" అని కెప్టెన్ స్పష్టం చేశాడు.

## బుమ్రా జట్టుకు దూరమవ్వడం లోటే.!?

లార్డ్స్ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు బౌలింగ్ పూర్తిగా విఫలమైంది. మోకాలి గాయం కారణంగా సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా జట్టుకు దూరమవ్వగా.. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగాడు. ప్రసిద్ధ్ కృష్ణ ఆరంభంలో వరుసగా రెండు మెయిడన్ ఓవర్లు, 20 డాట్ బాల్స్‌తో అద్భుతంగా బౌలింగ్ చేసినప్పటికీ.. అతనికి మరో ఎండ్ నుంచి పెద్దగా సహకారం లభించలేదు. ఇంగ్లాండ్ ఓపెనర్లు జాకబ్ బెథెల్, బెన్ డకెట్ మొదట జాగ్రత్తగా బ్యాటింగ్ చేసి.. ఆ తర్వాత భారత బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ఈ జోడి తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యంతో కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పింది. ఓ వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లాండ్ జట్టుకు ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కాగా.. ఈ స్టేడియంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కావడం గమనార్హం. బెన్ డకెట్ 135 బంతుల్లో 141 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా.. జాకబ్ బెథెల్ 91 పరుగులు చేశాడు.టీమిండియా బౌలర్లు చెత్తగా బౌలింగ్ చేసి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భారత జట్టు 16 వైడ్లు, 9 లెగ్ బైలు, ఒక నో–బాల్‌తో సహా మొత్తం 26 అదనపు పరుగులు ఇచ్చింది. యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ తొలి ఓవర్లోనే 11 పరుగులు ఇచ్చాడు. కామెంటరీలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాసర్ హుస్సేన్, "ఇదే భారత బౌలింగ్ సారం" అని అన్నారు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రి కూడా భారత బౌలింగ్‌ను చాలా సాధారణంగా ఉందని అభివర్ణించారు. ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. ఇది లార్డ్స్‌లో అత్యధిక వన్డే స్కోరు. జో రూట్ కూడా భారత్ కష్టాలను మరింత పెంచాడు. కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 74 పరుగులు చేశాడు. వన్డేలలో ఇది జో రూట్‌కు వరుసగా ఆరో యాభైకి పైగా స్కోరు. ఈ సిరీస్ మొత్తంలో భారత బౌలర్లు జో రూట్‌ను ఔట్ చేయలేకపోయారు. జో రూట్ 3 ఇన్నింగ్స్‌లలో 249 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసినప్పటికీ.. 69 పరుగులు కూడా ఇచ్చేశాడు. గుర్నూర్ బ్రార్ (97 పరుగులు), ప్రిన్స్ యాదవ్ (79 పరుగులు), అర్ష్‌దీప్ సింగ్ (72 పరుగులు) బాగా పరుగులు ఇచ్చారు. ఇంగ్లాండ్ పవర్‌ప్లేలో 58 పరుగులు చేసినప్పటికీ.. అసలు నష్టం మధ్య ఓవర్లలో జరిగింది. అక్కడ వారు 203 పరుగులు జోడించారు. భారత్ చివరి 10 ఓవర్లలో 126 పరుగులు ఇవ్వగా.. అందులో 62 పరుగులు చివరి మూడు ఓవర్లలోనే వచ్చాయి. జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం భారత బౌలింగ్ యూనిట్‌ను పెద్ద దెబ్బతీసింది. కానీ కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609